విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
27-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 258

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# డిక్లరేషన్ పేరుతో దగా

- పోడు భూములకు పట్టాలిస్తామన్న హామీ ఏమైంది?
- ఎస్సీ, ఎస్టీలకు కార్పొరేషన్ల పేరిట చేసిందేమీ లేదు
- గెలిపించిన కొడంగల్ లంబాడా బిడ్డలే రేవంత్‌కు రాజకీయ సమాధి కడతారు
- ఎల్‌హెచ్‌పీఎస్ మహాధర్నాలో ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీమంత్రి హరీశ్‌రావు

2లో



# హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

హైదరాబాద్: నగరంలో అర్ధరాత్రి నుండి భారీ వర్షం కురుస్తోంది. లింగంపల్లి, గచ్చిబౌలి, కుత్బుల్లాపూర్, మియాపూర్, మాదాపూర్ చందానగర్ తదితర ప్రాంతాలలో భారీగా జల్లులు

### పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన

# రేవంత్ సర్కారు

- రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు
- జీతాల కోసం ప్రతినెలా రూ. 50 కోట్ల ప్రత్యేక నిధుల విడుదల
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తూ కీలక నిర్ణయం
- పోస్టల్ విధానం రద్దు.. ఇకపై పెన్షన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ
- అర్హులైన వారికి కొత్త పెన్షన్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత



రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి

# కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

- డికెకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం
- సిద్దరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?



# ప్రధానిగా మోదీకి 12 ఏళ్లు పూర్తి

2లో

# బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీస్ కస్టడీ

- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌కు మూడు రోజుల పోలీసు కస్టడీ
- ఏడు రోజుల కస్టడీ కోరిన పోలీసులు..
- మూడు రోజులకే అనుమతించిన మల్కాజ్‌గిరి కోర్టు
- ప్రస్తుతం చర్లపల్లి జైలులో ఉన్న భగీరథ్‌ను విచారించనున్న పోలీసులు
- కస్టడీని వ్యతిరేకించిన భగీరథ్ తరఫు న్యాయవాది
- మే 16న భగీరథ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

# నేటినుంచి టిడిపి మహానాడు

## వర్చువల్ విధానంలో రెండ్రోజుల పండగ

## పార్టీ నేతలతో చర్చించిన అధినేత చంద్రబాబు

- 2029 ఎన్నికలకు రోడ్ మ్యాప్ ప్రకటించనున్న చంద్రబాబు
- రెండు రోజుల పాటు జరగనున్న టీడీపీ మహానాడు
- ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా వర్చువల్, ఫిజికల్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి' ప్రధాన ఇతివృత్తంగా తీర్మానాలు, చర్చలు
- 2029 ఎన్నికలకు రోడ్ మ్యాప్, కార్యకర్తలకు దిశానిర్దేశం
- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్‌కు ఇదే తొలి మహానాడు



తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పండుగలాంటి మహానాడుకు సర్వం సిద్ధమైంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఓ సంప్రదాయంగా, చారిత్రక అవసరంగా నిర్వహిస్తున్న ఈ మెగా ఈవెంట్, 2026 సంవత్సరానికి సరికొత్త రీతిలో, నూతన ఉత్తేజంతో జరగనుంది. బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు అమరావతి కేంద్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 'స్త్రీ శక్తి'ని ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఈ మహానాడును తీర్చిదిద్దారు. 44 ఏళ్ల పార్టీ ప్రస్థానంలో ఎదురైన అనుభవాలను నెమరువేసుకుంటూ, వర్తమాన రాజకీయ పరిస్థితులను విశ్లేషించుకుని, 2029 ఎన్నికల లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణకు పదునుపెట్టేందుకు

2లో

# అర్హుల ఓట్లు ఒక్కటి తీసినా ఒప్పుకోం

- 'సర్' ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని
- ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఓటర్ల ఎత్తివేత చేపట్టటానికి వీల్లేదు
- పార్టీలు ఇచ్చిన బీఎల్‌ఏ జాబితాను అధికారికంగా ఆథరైజ్ చేయాలి
- ఉమ్మడి రాష్ట్ర ఓటర్ల జాబితాలను సరిపోల్చుకోవాలి
- డూప్లికేట్ లేదా డబుల్ ఓట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత ఈసీదే

అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో రాష్ట్రంలో అర్హులైన ఓటర్లను ఒక్కరిని తగ్గించినా ఒప్పుకునేది లేదని వైఎస్సార్ సీపీ తేల్చి చెప్పింది. రాష్ట్రంలో ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని.. రాజకీయ పార్టీలు ఇప్పటికే



2లో



# ఇరాన్‌పై అమెరికా నిప్పుల వర్షం

## క్షిపణి ప్రయోగ కేంద్రాలు, మందుపాతరలు అమర్చే పడవలు ధ్వంసం

## కేవలం ఆత్మరక్షణ కోసమే దాడులు చేశామన్న అమెరికా

## అమెరికా దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన ఇరాన్

వాషింగ్టన్/దుబాయ్: అమెరికా, ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణతో కొన్నాళ్లుగా ప్రశాంతంగా ఉన్న పశ్చిమాసియాలో మళ్లీ ఒక్కసారిగా అలజడి చెలరేగింది.



# నాకు ఏపీ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: ప్రొఫెసర్ నాగేశ్వర్

- తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసిన ప్రొఫెసర్ నాగేశ్వర్
- నోటీసులు వచ్చినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ
- వివాదాస్పద వ్యాఖ్యలను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు వెల్లడి

సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై చర్యలు కోరిన నాగేశ్వర్

# బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీస్ కస్టడీ

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌కు పోక్సో కేసుకు సంబంధించి మల్కాజ్‌గిరి కోర్టు మూడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. ఈ మేరకు మంగళవారం ప్రాసిక్యూషన్ పిటిషన్‌పై న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ కోసం భగీరథ్‌ను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, కోర్టు మూడు రోజులకు మాత్రమే అనుమతించింది. దీంతో ప్రస్తుతం చర్లపల్లి జైలులో ఉన్న భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. అంతకుముందు, పోలీసు కస్టడీ పిటిషన్‌ను భగీరథ్ తరపు న్యాయవాది కరుణాసాగర్ వ్యతిరేకించారు. ఒకవేళ కస్టడీకి అనుమతిస్తే ఉదయం 10 నుంచి సాయంత్రం 5:30 గంటల మధ్య మాత్రమే విచారణ జరపాలని, విచారణకు ముందు, తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. విచారణ సమయంలో బలవంతపు పద్ధతులు వాడకుండా పోలీసులను ఆదేశించాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై మే 8న భగీరథ్‌పై పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. బాధితురాలి వాంగ్మూలం తర్వాత పోలీసులు కేసులో కఠినమైన సెక్షన్లను జోడించారు. మే 16న హైకోర్టులో మధ్యంతర రక్షణ లభించకపోవడంతో పోలీసులు భగీరథ్‌ను అరెస్ట్ చేశారు. అయితే, తన కుమారుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడని బండి సంజయ్ తెలిపారు. నేరం అంగీకరించిన తర్వాతే అరెస్ట్ చేశామని పోలీసులు పేర్కొన్నారు. అనంతరం కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

## కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

న్యూఢిల్లీ: కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్టానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు. దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు. అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్లు చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరిగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు.

## డిక్లరేషన్ పేరుతో దగా

కవాడిగూడ, మే 26: చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీలను దగా చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు మండిపడ్డారు. లంబాడా హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ముడావత్ రాంబాల్‌నాయక్ అధ్యక్షతన సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గిరిజనులకు ఇచ్చిన 12 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఇందిరాపార్కు వద్ద నంగారాభేరి పేరుతో మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 3,146 తండాలను గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఇందిరాపార్కు వద్ద జరుగుతుంది ధర్నా కాదని లంబాడాల ఆత్మగౌరవ పోరాటం అని అన్నారు. ఎన్నికల ముందు చేతులు జోడించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పామై కాటేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం



పడుతున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయ్యాయి. తీవ్రమైన ఎండలతో తల్లడిల్లిపోయిన ప్రజలకు.. ఈ భారీ జల్లులు కొంత మేర ఉపశమనం కలిగించాయి. అర్ధరాత్రి వర్షం కురవడంతో రోడ్లపై వాహనాల రద్దీ పెద్దగా లేకపోవడంతో ట్రాఫిక్ అంతరాయం కలగలేదు. నగరంతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో అర్ధరాత్రి భారీగా వర్షం కురిసింది. సంగారెడ్డి, కరీంనగర్, రంగారెడ్డి, సిద్దిపేట, తదితర జిల్లాలలో అర్ధరాత్రి భారీ వర్షం పడింది.

# నేటినుంచి టిడిపి మహానాడు

ఈ వేదికను సిద్ధం చేశారు. ఈ మహానాడు వేదికగా వచ్చే ఎన్నికలకు చంద్రబాబు రోడ్ మ్యాప్ ప్రకటించనున్నారు. ఈసారి మహానాడు నిర్వహణలో టీడీపీ వినూత్న పంథాను అనుసరిస్తోంది. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నెల్లూరులో భారీ ఎత్తున నిర్వహించాలని తొలుత భావించారు. అయితే, పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఇంధన పొదుపు చర్యలు పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపునకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీనికి అనుగుణంగా, భారీ జన సమీకరణకు బదులుగా ఇంధనాన్ని ఆదా చేసే లక్ష్యంతో మహానాడును హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, జాతీయ, రాష్ట్ర కార్యవర్గాలు భౌతికంగా పాల్గొంటాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 1,800కు పైగా క్లస్టర్ల నుంచి వర్చువల్‌గా పాలుపంచుకుంటారు. ఈ క్లస్టర్లలో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలోనూ పండుగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు పూర్తి చేశారు.

**20 తీర్మానాలు... 2029కి రోడ్‌మ్యాప్**

రెండు రోజుల మహానాడులో మొత్తం 20 తీర్మానాలపై చర్చించి ఆమోదించనున్నారు. వీటిలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినవి 10, తెలంగాణకు 4, అండమాన్‌కు 1, ఉభయ రాష్ట్రాలకు వర్తించేవి 4 ఉన్నాయి. చివరిగా అత్యంత కీలకమైన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు కావస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా 2029 సార్వత్రిక ఎన్నికలకు పార్టీని సంసిద్ధం చేసేందుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను ఈ మహానాడు వేదికగా ఆవిష్కరించనున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయడం కూడా ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాల్లో ఒకటి. తొలి రోజు ఉదయం 9 గంటలకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి మహానాడును ప్రారంభిస్తారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రారంభోపన్యాసం చేస్తారు. పార్టీ ఆర్థిక వ్యవహారాల నివేదికను సమర్పించిన తర్వాత, చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేస్తారు. 'స్త్రీ శక్తి', 'కార్యకర్తే అధినేత', 'పేదల సేవ' వంటి అంశాలపై తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదిస్తారు. రెండో రోజు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళు లర్పించడంతో కార్యక్రమాలు మొదలవుతాయి. 'తెలుగుజాతి విశ్వఖ్యాతి', 'అన్నదాతకు అండగా', 'విధ్వంసం నుంచి వికాసం వైపు', 'సంపద సృష్టి' వంటి పలు కీలక అంశాలపై చర్చలు, తీర్మానాలు ఉంటాయి. చంద్రబాబు ముగింపు ఉపన్యాసంతో మహానాడుకు తెరపడుతుంది. ఈ మహానాడులో మరో ప్రత్యేక ఆకర్షణ నారా లోకేష్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన పాల్గొంటున్న తొలి మహానాడు ఇదే కావడంతో, ఆయన ప్రసంగంపై పార్టీ శ్రేణుల్లోనే కాక, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర ఆసక్తి నెలకొంది. యువతకు, కార్యకర్తలకు ఆయన ఎలాంటి దిశానిర్దేశం చేస్తారనేది ఉత్కంఠగా మారింది. మొత్తంగా ఈ మహానాడు ద్వారా పార్టీలో నూతనోత్తేజం నింపి, రాబోయే రాజకీయ సవాళ్లకు పటిష్టమైన వ్యూహంతో సిద్ధం కావాలని టీడీపీ నాయకత్వం భావిస్తోంది.

# ఇరాన్‌పై అమెరికా నిప్పుల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్‌తో శాంతి ఒప్పందం విషయంలో ముందడుగు వేశామని ఒకవైపు అమెరికా అధ్యక్షుడు చెబుతుండగా, మరోవైపు అమెరికా సైన్యం సోమవారం దక్షిణ ఇరాన్‌పై భీకర దాడులకు పాల్పడింది. బందర్ అబ్బాస్ సహా పలు ప్రాంతాల్లో ఇరాన్ సైనిక స్థావరాలపై నిప్పులు వర్షం కురిపించింది. ఇరాన్ క్షిపణి ప్రయోగ కేంద్రాలు, సముద్రంలో మందుపాతరలు అమర్చే పడవలను ధ్వంసం చేసినట్లు అమెరికా మిలటరీ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ సోమవారం ప్రకటించారు. ఇవి కేవలం తమ ఆత్మరక్షణ కోసం జరిగిన దాడులేనని వివరణ ఇచ్చారు. ఇరాన్ దళాల ముప్పు నుంచి తమ సైనికులను కాపాడుకోవడానికి దాడులకు చేయక తప్పలేదన్నారు. అయితే, ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతోంది కాబట్టి తాము చాలా సంయమనం పాటిస్తున్నామని చెప్పారు. అమెరికా దాడుల్లో ఇరాన్‌కు ఏ మేరకు నష్టం వాటిల్లిందన్నది ఇంకా తెలియరాలేదు. పడవలపై అమెరికా దాడులు చేయడంతో నలుగురు ఇరాన్ జవాన్లు మరణించినట్లు 'తబ్నాక్'అనే వార్తా సంస్థ వెల్లడించింది. హోర్ముజ్ జలసంధిపై ఉన్న, సైనిక ఓడరేవుతోపాటు విమానాశ్రయం కలిగిన బందర్ అబ్బాస్ నగర పరిసరాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీ తెలిపింది. తాజా దాడులు కాల్పుల విరమణ ప్రక్రియపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్ 7 నుంచి కాల్పుల విరమణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

**శాంతి యత్నాలకు భంగం కలిగించొద్దు: ఇరాన్**

అమెరికా దాడులను ఇరాన్ మంగళవారం తీవ్రంగా ఖండించింది. ఈ పరిణామాన్ని దురుద్దేశం, విశ్వసనీయత లేమికి సంకేతంగా అభివర్ణించింది. శాంతి యత్నాలకు భంగం కలిగించే చర్యలకు పూనుకోవద్దని సూచించింది. కాల్పుల విరమణను అమెరికా ఉల్లంఘించినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ విమర్శించింది. తదుపరి అన్ని పరిణామాలకు అమెరికా బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. ఏ దురాక్రమణ చర్యకైనా జవాబు ఇవ్వకుండా ఇరాన్ వదిలిపెట్టదని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో స్పష్టంచేసింది. ఇదిలా ఉండగా, పశ్చిమాసియాలో శాంతి సాధన కోసం ఖతార్‌లో చర్చల కొనసాగుతూనే ఉన్నాయి. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాఘేర్ ఘలిబాఫ్ ఈ చర్చల్లో పాల్గొంటున్నారు. చర్చలు సజావుగా సాగుతున్నాయని, ఒప్పందం విషయంలో తాము తొందరపడడం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోమవారం స్పష్టంచేశారు.

**అమెరికా డ్రోన్లు, ఫైటర్ జెట్‌ను కూల్చాం: ఐఆర్‌జీసీ**

అమెరికాకు బుద్ధి చెప్పామని ఇరాన్ ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ) ప్రకటించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికా డ్రోన్లను, ఒక యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు తెలిపింది. అయితే, ఈ ఘటన ఎప్పుడు జరిగిందన్నది బయటపెట్టలేదు.

**ఆ యురేనియంను నాశనం చేయాల్సిందే: ట్రంప్**

ఇరాన్ వద్దనున్న శుద్ధిచేసిన యురేనియం(అణు ధూళి)ను నాశనం చేయాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అమెరికాకు తరలించి, నాశనం చేయవచ్చని చెప్పారు. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఏఈఏ) ఆధ్వర్యంలో మరొక ఆమోదయోగ్యమైన ప్రదేశంలో నాశనం చేయడానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఆ యురేనియంను అక్కడికక్కడే నామరూపాల్లేకుండా చేసినా అభ్యంతరం లేదన్నారు. ఇరాన్ వద్దనున్న యురేనియంను తమకు అప్పగించాలని, అలాగైతేనే ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి అంగీకరిస్తామని ట్రంప్ ఇప్పటిదాకా షరతు విధించిన విషయం విదితమే. కానీ, తాజాగా ఆయన తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తాజాగా సోషల్ మీడియాలో పోస్టుచేశారు.

## నాకు ఏపీ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు రాలేదు: ప్రొఫెసర్ నాగేశ్వర్

ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మంగళవారం తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఆంధ్రప్రదేశ్ పోలీసుల నుంచి ఎలాంటి నోటీసులు అందలేదని స్పష్టం చేశారు. తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం, తప్పుడు సమాచారంపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరినట్లు ఆయన వివరించారు. ఇటీవల ఒక టీవీ చర్చా కార్యక్రమంలో పవన్ కల్యాణ్, అమిత్ షా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించి నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను తాను ఇప్పటికే ఉపసంహరించుకున్నట్లు ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో జనసేన నాయకుల ఫిర్యాదులతో కాకినాడ, మచిలీపట్నం వంటి ప్రాంతాల్లో ఆయనపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ క్రమంలో నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్ వెళ్లారంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఈ వార్తలను ఏపీ ప్రభుత్వం అప్పుడే ఖండించింది. తాజాగా ప్రొఫెసర్ నాగేశ్వర్ స్వయంగా తనకు నోటీసులు రాలేదని చెప్పడంతో ఈ వదంతులకు తెరపడినట్లయింది.

## ప్రధానిగా మోదీకి 12 ఏళ్లు పూర్తి

న్యూఢిల్లీ: భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల పదవీ కాలాన్ని పూర్తిచేసుకున్నారు. ఆయన సరిగ్గా 12 సంవత్సరాల క్రితం.. 2014 మే 26వ తేదీన తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. మంగళవారంతో 12 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా మోదీకి బీజేపీ నేతలు అభినందనలు తెలియజేశారు. మోదీ పదవీకాలాన్ని భారతదేశం తిరిగి ఆత్మవిశ్వాసం వైపు పయనించడంగా, సాంస్కృతిక పునరుజ్జీవనంగా అభివర్ణించారు. మోదీ వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. గత 12 ఏళ్లుగా ప్రధాని మోదీ 140 కోట్ల మంది తోటి పౌరులకు సేవ చేయడానికే ప్రతి క్షణాన్ని అంకితం చేశారని, ఈ సంకల్పాన్నే జీవితానికి మార్గదర్శక సూత్రంగా చేసుకున్నారని బీజేపీ పేర్కొంది. మోదీకి అభినందనలు తెలియజేస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, శివరాజ్‌సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు తదితరులు సోషల్ మీడియాలో పోస్టులు చేశారు.

# అర్హుల ఓట్లు ఒక్కటి తీసినా ఒప్పుకోం

సమర్పించిన బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్ఏ) జాబితాను అధికారికంగా ఆథరైజ్ చేయాలని స్పష్టం చేసింది. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి మంగళవారం వెలగపూడిలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారితో సమావేశం అనంతరం వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి, కృష్ణా జిల్లా పార్టీ అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లుగా ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల ఎత్తివేత కార్యక్రమం చేపట్టటానికి వీల్లేదన్నారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటును కూడా తొలగించవద్దని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్‌ను కోరినట్లు పేర్ని నాని తెలిపారు. ఉత్తర భారత దేశం పలు ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--సర్) పేరు మీద చాలా విచిత్రాలు జరిగాయి. దీనివల్ల అనేకమంది అర్హులైన ఓటర్లకి ఓటు లేకుండా పోయిందని వార్తల్లోనూ, టీవీల్లోనూ చూస్తున్నాం. మన రాష్ట్రంలో అలా కాకుండా ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలి.

# పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం జరగకుండా, ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.50 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కేవలం పంచాయతీ సిబ్బందికే కాకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ నెల మొదటి రోజే జీతాలు అందేలా చూడాలని తేల్చిచెప్పారు. సిబ్బంది జీతాల చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యమైనా సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో జమ చేయాలన్న నిబంధనను రద్దు చేయాలని ఆదేశించారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కి సవరణలు చేసి, పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీకి బదులుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛను పునరుద్ధరించడానికి దోహదపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పెన్షన్ల పంపిణీ విధానంలోనూ మార్పులు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పెన్షన్లను ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అనర్హులను ఏరివేయడం సులభమవుతుందని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సామాజిక-ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) డేటాను ఉపయోగించి పెన్షన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



### కామ్రేడ్ కల్లపు శంకర్ ను పరామర్శించిన సిపిఐ ( ఎంఎల్) నాయకులు...

**ఆలేరు మే 26 ప్రభాత సూర్య:** సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ టంగుటూరు గ్రామ సీనియర్ నాయకుడు,గ్రామ మాజీ ఉప సర్పంచ్, రైతు.కూలీ ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించిన కామ్రేడ్ కల్లెపు శంకర్ అనారోగ్యానికి గురవడంతో విషయాన్ని తెలుసుకున్న సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి,సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్,అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలగందుల సిద్దులు,గ్రామ నాయకులు కల్లెపు చంద్రయ్య,వడ్డేపల్లి బాలరాజు,గజరాజ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం బహిర్గతం

## రైతుల కష్టం చూడాలంటే రేవంత్ రెడ్డి కేంద్రాలకు రావాలి

## ఆలేరు మార్కెట్ యార్డ్‌లో బీజేపీ నేతల ఆగ్రహం





**ఆలేరు మే 26 ప్రభాత సూర్య...:** రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై బీజేపీ చేపట్టిన రైతు గోస--బీజేపీ భరోసా కార్యక్రమంలో రెండవ రోజు భాగంగా ఆలేరు మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ శాసనసభ పక్ష నేత యేలేటి మాహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ప్రజాప్రతినిధుల బృందం మంగళవారం సందర్శించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధన్పాల్ సింగ్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి,పాయల్ శంకర్, పైడి రాకేష్ రెడ్డి, ఎంపీ కోడం నగేష్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన ధాన్యం కుప్పలను పరిశీలించిన నేతలు ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యేలేటి మాహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల ఆవేదన కనిపిస్తోందనీ,వర్షాలు పడుతున్నా, సరైన ఏర్పాట్లు లేక ధాన్యం రక్షణ లేక రైతులు కన్నీళ్లు పెడుతున్నారని,ఆలేరు ప్రాంతంలో ఒక రైతు మృతి చెందినట్లు సమాచారం రావడం బాధాకరం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఒక్కసారి కొనుగోలు కేంద్రాలకు రావాలనీ,రైతుల పరిస్థితి ఏ స్థాయిలో ఉందో ప్రత్యక్షంగా చూపిస్తామని,ఎన్నికల ముందు ఇచ్చిన రైతు డిక్లరేషన్ హామీలను ఎందుకు అమలు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో రైతుల సమస్యలపై మాట్లాడితే తమ మైక్ కట్ చేస్తున్నారని, బయట రైతుల తరపున మాట్లాడుతుంటే కరెంట్ కూడా కట్ చేస్తున్నారని ఆరోపించారు. రైతుల గొంతును అణగదొక్కే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకం రైతులకు ఉపయోగపడకుండా రాష్ట్ర ప్రభుత్వం కావాలనే అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. మేము ఏ కొనుగోలు కేంద్రానికి వెళ్తే అక్కడే లారీలు ఏర్పాటు చేస్తున్నారు. అంటే సమస్యలు ఉన్నాయని ప్రభుత్వానికే తెలుసు అని వ్యాఖ్యానించారు.రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తూ రైతుల తరపున పోరాటం కొనసాగిస్తారని యేలేటి మాహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవరాజు లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ రెడ్డి, దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి మాధురి చంద్ర, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, 8వ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్, జిల్లా నాయకులు జంపాల శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, భోగ శ్రీనివాస్,తునికి దశరథ, పూల హనుమంతు, మల్ రెడ్డి నరసింహారెడ్డి, యెలుగల వెంకటేష్,ఎగ్గిడి సంపత్, బైరి మహేందర్, సముద్రాల కల్పన, తేరాల శంకర్, వడ్డేపల్లి కిషన్, సందీప్, తేరాల మంజుల,బిజెపి నాయకులు, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మోహన్ రావు జన్మదిన సందర్భంగా శాలువాతో సన్మానించిన దూడం మధు

**ఆలేరు, మే 26, ప్రభాత సూర్య:** ఆలేరు మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకవరం మోహన్ రావు జన్మదిన సందర్భంగా స్థానిక నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దూడం మధు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మోహన్ రావు ప్రజలకు మరింత సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



### రాఘవ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్

#### క్వింటాలు బియ్యాన్ని అందజేసిన చైర్ పర్సన్ బాలమణి



**ఆలేరు, మే 26 ప్రభాత సూర్య:** ఆలేరు ద్వారకా నగర్‌కు చెందిన పులిపలుపుల మహేష్ కుమారుడు పులిపలుపుల రాఘవ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బీజన బాలమణి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ చైర్‌పర్సన్ బాలమణి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే సాగర్ రెడ్డి, కౌన్సిలర్లు పస్తం ఆంజనేయులు, జుకంటి సంపత్, చింతకింది మురళి, కాంగ్రెస్ నాయకులు జెట్టా సిద్దులు, ముదిగొండ శ్రీకాంత్, పోరళ్ళ సతీష్, ఆలేటి అనిల్, తాళ్లపల్లి మహేష్, దూడల రాజశేఖర్ లోకేష్, ముదిగొండ ప్రదీప్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన ధరలు పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజల జీవనం పై పెను భారం: ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు

**ఆలేరు మే 26 ప్రభాత సూర్య:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దిక్కుమాలిన విదేశాంగ విధానం వల్ల యుద్ధం వల్ల ముడి చమురు ధరల పెరుగుదల ప్రభావం భారతదేశంపై విపరీతంగా ఉందని డీజిల్ పెట్రోల్ రేట్లు దశలవారీగా పెంచుకుంటూ పోవడం వలన దీని ప్రభావం వల్ల నిత్యవసర సరుకుల ధరలు పెరిగి దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు పెను భారంగా మారిందని అన్నారు. అంతేకాకుండా దేశ చరిత్రలో రూపాయి విలువ అత్యంత కిందికి దిగజారిపోయిందని దీనివల్ల దేశంలో విపరీతమైన నిరుద్యోగం పెరిగిందని యువత ఆగ్రహంతో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద పోకడలకు సామంతునిగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రమ్ బెదింపులకు భయపడి రష్య అతి చౌక ధరలకు ముడి చమురు ఇస్తామని చెప్పినప్పటికీ



రష్యా నుండి ఎలాంటి ఉత్పత్తులను కొనవద్దని ట్రంప్ బెదిరింపులకు భయపడ్డ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధిక ధరల భారాలను దేశ ప్రజలపై వేస్తుందని తెలిపారు. అమెరికా కను సన్నలలో నడిచే ఆదానీ అంబానీ వ్యాపారాల మనుగడ కోసం ఆదాని అంబానీల కంపెనీల లాభాల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ట్రంప్ బెదిరింపులకు భయపడుతుందని కొంతమంది కార్పొరేట్ శక్తుల లబ్ధికోసం కోట్లాదిమంది దేశ ప్రజల ప్రయోజనాలను సామ్రాజ్యవాదులకు తాకట్టు పెడుతుందని అన్నారు. వెంటనే పెట్రోల్ డీజిల్ పై ఉన్న సుంకాలను తగ్గించి డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని అలా కాకుండా ఎన్నికల ముందు ధరల ఊసు ఎత్తకుండా ఎన్నికల తర్వాత ప్రజల నడ్డి విరిస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కోవాలి

**మిర్యాలగూడ మే 26:-( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ స్పష్టం చేసిందని మిర్యాలగూడ వ్యవసాయశాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎఓ ఎం.ఋష్యేంద్రమణి కోరారు. స్థానిక రైతువేదికలో ఎఇఓల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ప్రక్రియ ద్వారా రైతులకు ప్రత్యేకమైన 12 అంకెల డిజిటల్ ఐడీ లభిస్తుందన్నారు. దీనిని ఆధార్ కార్డు తరహాలో ఉపయోగించుకోవచ్చన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ వివరాలు రిజిస్ట్రేషన్ ఎందుకు ముఖ్యమని వివరిస్తూ భవిష్యత్తులో రైతు బంధు, పీఎం కిసాన్, పంటల బీమా, విత్తనాలు మరియు ఎరువులపై సబ్సిడీలు వంటి ఏ ప్రభుత్వ పథకం పొందాలన్నా రిజిస్ట్రేషన్ తప్పనిసరని ఆమె అన్నారు. గ్రామాల్లోని రైతు వేదికల ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఇఓ)నమోదును ఉచితంగా చేస్తారన్నారు. మీ-సేవా కేంద్రాల్లో చేసుకోవచ్చు అన్నారు. కావాల్సిన పత్రాలు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, రైతు బ్యాంకు ఖాతా వివరాలు అవసరం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఇఓలు) ఎండి.షఫీ, గోపి, రమేష్, రైతులు యాదమ్మ, వీరయ్యలున్నారు.




## ఇందిరా పార్క్ వద్ద లైసెన్స్ సర్వేయర్ల 'మహాధర్నా'






### 'భూభారతి' కింద స్పష్టమైన పని విధానం ప్రకటించాలి

### తహసీల్దార్ కార్యాలయాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్...... ప్రభాత సూర్య...

### లిరాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సర్వేయర్లు.. దద్దరిల్లిన ధర్నాచౌక్

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైసెన్స్ సర్వేయర్లు గళమెత్తారు. తెలంగాణ లైసెన్స్ సర్వేయర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన 'చలో హైదరాబాద్' మహాధర్నా ఉధృతంగా సాగింది. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సర్వేయర్ల నినాదాలతో ధర్నాచౌక్ పరిసరాలు దద్దరిల్లాయి.ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ.. కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన 'భూభారతి' చట్టం కింద లైసెన్స్ సర్వేయర్లకు స్పష్టమైన వర్క్ అలోట్మెంట్ పాలసీ (పనుల కేటాయింపు విధానం)ని ప్రభుత్వం వెంటనే రూపొందించాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో తమకు సముచిత స్థానం కల్పించాలని, విధి నిర్వహణకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. ఉద్యోగ విధుల కేటాయింపుతో పాటు జీతాలు, భత్యాల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు

**ఒకే వేదికపైకి సర్వేయర్లు**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వేయర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ నిరసన సభ పూర్తిగా విజయవంతమైందని అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సర్వేయర్ల ఆవేదనను, ఆకాంక్షలను ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లామని, దీనిపై సర్కారు నుంచి త్వరలోనే అధికారిక స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ మహాధర్నా కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు మంద గోవర్ధన్, ఉపాధ్యక్షులు మొగుదాల రాంప్రసాద్, భూతరాజు మురళి, సర్వేయర్లు భూతరాజు మహేష్, మధుసూదన్ రెడ్డి, పెద్దలు,చందర్ నాయక్, ప్రశాంత్, సంపత్ తో పాటు వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ పెద్దలు, హక్కుల నాయకులు, సర్వేయర్లు

# గుమ్మడిదల మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





గుమ్మడిదల, మే 26,ప్రభాత సూర్య : నూతనంగా ఏర్పడిన గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం, దోమడుగు, వీరన్న గూడెం, బొంతపల్లి, గుమ్మడిదలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి వార్డులో మౌలిక వసతులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వివిధ పరిశ్రమల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యా గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత తెలంగాణకై అవగాహనా కల్పించిన ఐసిడిఎస్



**మిర్యాలగూడ , మే 26:-( ప్రభాత సూర్య):** ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు ఈరోజు ఇస్లాంపురం సెక్టర్ పరిధిలోగల ముత్తిరెడ్డికుంట అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం బాల్యవివాహ రహిత తెలంగాణ కార్యక్రమంనిర్వహించారు. వార్డ్ కౌన్సిలర్ యర్రమళ్ళ దినేష్ అమ్మాయి18 సంవత్సరాలు అబ్బాయి వయస్సు 21 సంవత్సరాలు పూర్తయ్యేంతవరకు వివాహాలు చేయకూడదన్నారు. బాల్య వివాహం చేయడం వలన చిన్న వయసులో సంతానం అనారోగ్యకర పిల్లల జననం మాతృ మరణాలు శిశు మరణాలకు దారితీస్తుందని బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రభుత్వము కల్యాణ లక్ష్మి పథకాన్ని కూడా అమలు చేశారని వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ కె.నాగమణి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా ఉండాలంటే ప్రతి తల్లిదండ్రులు పిల్లలు స్థిరపడేంతవరకు వివాహం అనే ఆలోచన కుటుంబంలో రానివ్వకుండా ఉండాలని బాల్యవివాహాల వలన ఆర్థిక సమస్యలు, ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098 నెంబర్ కు ఒక్క ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే ఆ వివాహాన్ని నిలిపివేస్తామని బాల్యవివాహం చేసుకున్న వారికి చేస్తున్న వారికి చట్టపరమైన శిక్షలు వర్తిస్తాయన్నారు. తదుపరి పోస్టర్లను ఆవిష్కరిస్తూ బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ యూనిట్ వెంకన్న, రమణి, వార్డ్ పెద్దలు ఈశ్వరాచారీ, నాగయ్య, అంగన్వాడీ టీచర్స్ రెహానా బేగం, అంజలీదేవి, నాగమణి, రమాదేవి, సంధ్య, అంగన్వాడి హెల్పర్స్ హైమావతి నాగలక్ష్మి సైదమ్మ కిశోర బాలికలు తల్లిదండ్రులు యువకులు వార్డ్ పెద్దలు పాల్గొన్నారు.

# ఐఐఐటీ జంక్షన్ వద్ద రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ.....




**సైబరాబాద్ ప్రభాత సూర్య :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్ మంగళవారం గచ్చిబౌలి ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఐటీ కారిడార్ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మిస్తున్న మల్టీ లెవల్ ఫ్లైఓవర్లు, అండర్పాస్ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సైబరాబాద్ ట్రాఫిక్ విభాగ అధికారులు నిర్మాణ పనులు జరుగుతున్న తీరును సీపీ కు వివరించారు. జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించిన సీపీ, నిర్మాణ కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే ముఖ్య ప్రాంతాల్లో సరైన సూచిక బోర్డులు, బ్యారికేడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ సిబ్బందిని అవసరమైన ప్రాంతాలులో నియమించాలని సూచించారు. ప్రాజెక్టు పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీపీ పేర్కొన్నారు.ఈ సందర్భనలో సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, సిఎంసి ఇంజినీరింగ్ విభాగ అధికారులు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్పందించిన అధికారులు.. ఎన్ఆర్ఐ కాలనీవాసుల హర్షం!

**నిజాంపేట్, మే 26(ప్రభాత సూర్య):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీలో గత కొంతకాలంగా వేధిస్తున్న వీధి కుక్కల సమస్యకు తాత్కాలికంగా తెరపడింది. కాలనీలోని ఝాన్సీ లక్ష్మీబాయి పార్కు పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలు గుంపులుగా చేరుతూ, స్థానిక మహిళలు, చిన్నారులపైకి వస్తుండటాన్ని కాలనీవాసులు గమనించారు. పార్కుకు వచ్చే సందర్శకులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్న ఈ ఉదంతాన్ని కాలనీ నాయకుడు బొట్ల తిరుపతి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ బాసిత్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను వివరించిన వెంటనే స్పందించిన వెటర్నరీ అధికారి, మున్సిపల్ సిబ్బందిని, డాగ్ క్యాచింగ్ వాహనాన్ని ఘటనా స్థలానికి పంపించారు. సిబ్బంది పార్కు పరిసరాల్లో నివాసముంటూ కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలను చాకచక్యంగా పట్టుకుని, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ?ఈ తీవ్రమైన సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారానికి చొరవ చూపిన కాలనీ నాయకుడు బొట్ల తిరుపతికి ఎన్ఆర్ఐ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ బాసిత్‌తో పాటు మున్సిపల్ సిబ్బందికి కాలనీవాసులు, మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు ఆటో లాగి నిరసన తెలిపిన సిపిఎం నేతలు

**మిర్యాలగూడ మే 26:-( ప్రభాత సూర్య):** కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు పెట్రోల్ డీజిల్ పై ధరల మీద ధరలు పెంచుతూ సామాన్యునికి అందుబాటులో లేకుండాచేస్తున్న విధానాన్ని నిరసిస్తూ స్థానిక సిపిఎం కార్యకర్తలు సాగర్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆటోకు తాళ్లు కట్టి లాక్కుంటూ విన్నూతన పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిపిఎం కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి భావండ్ల పాండు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, ఎం.రవినాయక్ నాయకులు మాట్లాడుతూ పెట్రోల్ పై లీటర్ కు రెండు రూపాయల అరవై ఒక్క పైసా డీజిల్ పై 2.71 చొప్పున ధరలు పెంచడం కేంద్ర ప్రభుత్వం సామాన్యులతో ఆడుకుంటుందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కాగానే ఇంధన ధరలను మోడీ ప్రభుత్వం పెంచుతుందని పెట్రోల్ ధరలు విడుదలవారీగా పెంచడం వల్ల ప్రజలను నిశ్శబ్దంగా దోచుకుంటుందని వారు ఆరోపించారు. ధరల పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతుందని, రోజుకు సగటున 60 లక్షల లీటర్ల పెట్రోల్ 70 లక్షల లీటర్ల డీజిల్ విక్రయిస్తున్నారని ఈ రెండింటిపై ధరల పెంపుతో రాష్ట్ర ప్రజలపై పెను భారం పడుతున్నది వారన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని లేనియెడల ప్రజా ఉద్యమాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకన్న, మంగరాజు, ముజీబ్, శ్రీను, వెంకటయ్య, ఇద్దయ్య, ఐద్వా నాయకురాలు అరుణ కౌసల్య కరీమున్నీసాబేగం పాల్గొన్నారు.


# గణితశాస్త్రంలో కస్ప శ్రీలతకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, మే 26,ప్రభాత సూర్య :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కస్ప శ్రీలత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'నానోద్రవాలు, హైబ్రిడ్ నానోద్రవాలు అయస్కాంత-ద్రవగతి ప్రవాహ విశ్లేషణ' చేసి, ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి షేరి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, శక్తి వ్యవస్థలు, ఎలక్ట్రానిక్స్ శీతలీకరణ, పర్యావరణ నమూనా వంటి అధునాతన సాంకేతిక అనువర్తనాలలో ఉష్ణ, ద్రవ్యరాశి బదిలీ సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం, నానోద్రవాలు, హైబ్రిడ్ నానోద్రవాలతో కూడిన సంక్లిష్ట నాన్-లీనియర్ ప్రవాహ వ్యవస్థలను విశ్లేషించడానికి గాలెర్కిన్ ఫైనైట్ ఎలిమెంట్ పద్ధతిని, మ్యాట్ లాబ్-ఆధారిత సిమ్యులేషన్లను ఉపయోగించిందన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ఉష్ణ-ద్రవ వ్యవస్థలు, గతిశాస్త్ర పరిశోధనల పురోగతికి గణనీయంగా దోహదపడతాయని వివరించారు. డాక్టర్ శ్రీలత సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ మునిసిపల్ పాలనలో.. కాంగ్రెస్ పాలనలో పాత్రికేయులను దూరం పెట్టారు

**మిర్యాలగూడ, మే 26:-( ప్రభాత సూర్య):** గత పాలకులు మిర్యాలగూడ మునిసిపల్ కౌన్సిల్ సమావేశాలకు పాత్రికేయులను ఏ విధంగా దూరం పెట్టారో అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కౌన్సిల్ సమావేశాలకు ఆహ్వానించవద్దని, సమావేశాలు జరిగిన అనంతరం చైర్మన్ గాని కమీషనర్ గాని సమావేశ తీర్మానాలు పాత్రికేయులకు తెలియ జేయాలని ఉత్తర్వు జారీ చేసింది. వారున్నప్పుడు సమావేశ వివరాలు వెల్లడించలేదు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వ, మునిసిపల్ పాలకవర్గం ప్రజాస్వామ్య, పత్రిక స్వేచ్ఛకు వ్యతిరేక విధానాల పట్ల నిరసన తెలిపిన ఫలితం దక్కలేదు. ప్రస్తుత పాలకవర్గం కూడ వారి అడుగుజాడల్లోనే కొనసాగుతున్నది. అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహించి అవినీతిపై వారు జారీ చేసిన ప్రకటన రాయడం కూడ పాత్రికేయుల తప్పిద్దమని అధికారులు భావిస్తూ పాత్రికేయులను మునిసిపల్ పరిపాలనకు దూరం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తెరుకొని మునిసిపల్ కౌన్సిల్ సమావేశాలకు పాత్రికేయులను ఆహ్వానించాలని పాత్రికేయులు కోరుతున్నారు.



# కల్లాల్లో ధాన్యం.. పది రోజుల్లో కొనాల్సిందే!

## రైతుల కోసం సొంత డబ్బులు రూ.10.20 లక్షలు ఇస్తానన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**ప్రభాత సూర్య చండూర్:** కల్లాల్లో ఉన్న ప్రతి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా రాబోయే పది రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ముగించాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఎదురవుతున్న లారీల కొరత, హమాలీల ఇబ్బందులను త్వరితగతిన అధిగమించాలని స్పష్టం చేశారు. మంగళవారం మునుగోడులోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో నల్గొండ, యాదాద్రి జిల్లాల అధికారులతో కలిసి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా యాసంగి పంట ధాన్యం కొనుగోళ్లపై ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా కల్లాల్లో ఎంత ఉంది, దిగుబడికి తగిన నిల్వ సామర్థ్యం ఆయా మండలాల్లో ఉందా లేదా అనే అంశాలపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో గత ఏడాది కంటే ఈసారి ధాన్యం దిగుబడి భారీగా పెరిగిందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నల్గొండ జిల్లా పరిధిలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ మండలాల్లో గత ఏడాది 2,85,560 క్వింటాళ్ల ధాన్యం సేకరించగా.. ఈ ఏడాది ఏకంగా 4,20,430 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. ఇందులో ఇప్పటికే 3,52,300 క్వింటాళ్ల కొనుగోళ్లు పూర్తికాగా, ఇంకా కల్లాల్లో 68,130 క్వింటాళ్లు ఉందని వివరించారు. అటు యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్, నారాయణ్‌పూర్ మండలాల్లో గత సంవత్సరం కంటే ఈసారి రెండింతలు ఎక్కువ దిగుబడి వచ్చిందని, ఇప్పటివరకు 2,36,215 క్వింటాళ్లు సేకరించామని అధికారులు వెల్లడించారు. అయితే, అనుకున్న దానికంటే దిగుబడి భారీగా పెరగడం, ప్రాంతంలోని కొన్ని రైస్ మిల్లులు బ్లాక్‌లిస్టులో ఉండటం, నిల్వ సామర్థ్యానికి తగ్గ గోదాములు లేకపోవడంతో పాటు హమాలీలు, లారీల కొరత వల్ల కొనుగోళ్లలో కొంత జాప్యం జరుగుతోందని ఎమ్మెల్యేకు వివరించారు. ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమై రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చలించిపోయారు. క్షేత్రస్థాయిలో సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు ఆయన ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. హమాలీల కొరతను అధిగమించేందుకు, వారికి ప్రభుత్వం ఇచ్చే కూలీకి అదనంగా తన సొంత డబ్బులు రూ.10,20,000 (పది లక్షల ఇరవై వేల రూపాయలు) చెల్లిస్తానని అధికారులకు హామీ ఇచ్చారు. హమాలీలను ప్రోత్సహించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. భవిష్యత్తులో నిల్వ సామర్థ్యం లేక రైతులు ఇబ్బంది పడకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 9 లక్షల క్వింటాళ్ల ధాన్యం నిల్వ చేసేలా కొత్త గోదాముల నిర్మాణానికి తక్షణమే అంచనాలు రూపొందించాలని చెప్పారు. ఇందులో భాగంగా చౌటుప్పల్‌లో 4 లక్షలు, మునుగోడులో 2 లక్షలు, నారాయణ్‌పూర్‌లో 2 లక్షలు, నాంపల్లిలో 1 లక్ష క్వింటాళ్ల సామర్థ్యంతో గోదాములు నిర్మించాలన్నారు. ఇకపై ఇక్కడ పండిన ధాన్యాన్ని ఇక్కడి గోదాముల్లోనే నిల్వ చేసేలా చూడాలన్నారు. ఇకపై ప్రతి ఏటా ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే 'మండలాన్ని ఒక యూనిట్'గా తీసుకుని, పంటల దిగుబడిని ముందే అంచనా వేసి ముందస్తు చర్యలు చేపట్టేలా శాశ్వత పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నల్గొండ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, యాదాద్రి డీసీఓ, నల్గొండ ఇన్‌చార్జ్ డీసీఓ, సివిల్ సప్లై అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, ఆయా మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ వద్ద లైసెన్స్ సర్వేయర్ల 'మహాధర్నా'






### 'భూభారతి' కింద స్పష్టమైన పని విధానం ప్రకటించాలి

### తహసీల్దార్ కార్యాలయాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్......

### రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన సర్వేయర్లు.. దద్దరిల్లిన ధర్నాచౌక్

**ప్రభాత సూర్య...:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైసెన్స్ సర్వేయర్లు గళమెత్తారు. తెలంగాణ లైసెన్స్ సర్వేయర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన 'చలో హైదరాబాద్' మహాధర్నా ఉధృతంగా సాగింది. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన సర్వేయర్ల నినాదాలతో ధర్నాచౌక్ పరిసరాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ.. కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన 'భూభారతి' చట్టం కింద లైసెన్స్ సర్వేయర్లకు స్పష్టమైన వర్క్ అలోట్మెంట్ పాలసీ (పనుల కేటాయింపు విధానం)ని ప్రభుత్వం వెంటనే రూపొందించాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో తమకు సముచిత స్థానం కల్పించాలని, విధి నిర్వహణకు అవసరమైన వసతులు కల్పించాలని కోరారు. ఉద్యోగ విధుల కేటాయింపుతో పాటు జీతాలు, భత్యాల విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి, సానుకూల నిర్ణయం తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు

**ఒకే వేదికపైకి సర్వేయర్లు**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్వేయర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ నిరసన సభ పూర్తిగా విజయవంతమైందని అసోసియేషన్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సర్వేయర్ల ఆవేదనను, ఆకాంక్షలను ప్రభుత్వ దృష్టికి బలంగా తీసుకెళ్లామని, దీనిపై సర్కారు నుంచి త్వరలోనే అధికారిక స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షుడు మంద గోవర్ధన్, ఉపాధ్యక్షులు మొగుదాల రాంప్రసాద్, భూతరాజు మురళి, సర్వేయర్లు భూతరాజు మహేష్, మధుసూదన్ రెడ్డి, పెద్దలు,చందర్ నాయక్, ప్రశాంత్, సంపత్ తో పాటు వివిధ జిల్లాలకు చెందిన అసోసియేషన్ పెద్దలు, హక్కుల నాయకులు, సర్వేయర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోహెడ ఫ్రూట్ మార్కెట్ బాధితులకు ఎల్లప్పుడూ బీజేపీ అండగా ఉంటుంది

## జీహెచ్ఎంసీ బీజేపీ 53,56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి






**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** కోహెడ ఫ్రూట్ మార్కెట్ బాధితులకు ఎల్లప్పుడూ బీజేపీ అండగా ఉంటుందని జీహెచ్ఎంసీ బిజెపి 53 56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమేటి నరసింహ రెడ్డి అన్నారు. కోహెడా ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఫ్రూట్ మార్కెట్ నిర్మాణం కోసం రైతుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకులు కార్యకర్తలు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రైతులకు న్యాయం చేయాలని, భూమి కోల్పోయిన ప్రతి ఎకరాకు 500 చదరపు గజాల స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు బలవంతంగా వ్యవహరించి,పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని 53,56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు కొత్త అశోక్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు కొత్త రామ్ రెడ్డి, బచ్చిగల్ల రమేష్, బాల్‌దేవ్ రెడ్డి, నోముల కార్తిక్ గౌడ్, అర్జున్ గౌడ్, తూళ్ల నరసింహ గౌడ్, మల్లెల ప్రేమ్ సాయి, నందగిరి సురేష్, మారగోని విశాల్ గౌడ్, మోహన్ గౌడ్ , భరత్ రెడ్డి, నిట్టు శివ, యటెల్లి శేఖర్ రెడ్డి, నిఖిల్ చారీ తదితరులను అరెస్ట్ చేశారు.రైతుల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.



## అమెరికా పర్యటన అనంతరం హైదరాబాద్‌కు చేరుకున్న హరీశ్‌రావును కలిసిన భూపాల్‌రెడ్డి

**రామచందరపురం, మే 26,ప్రభాత సూర్య :** అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన మాజీ మంత్రి, అసెంబ్లీ ఉపనేత హరీశ్‌రావును తెలంగాణ మాజీ ప్రోటెం చైర్మన్ వి. భూపాల్‌రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై వారు పరస్పరం చర్చించినట్లు తెలిసింది.

## వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తుల అరెస్ట్....

**ప్రభాత సూర్య చండూర్..:** 24-05-2026 ఆదివారం రోజున చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు వ్యక్తిగత కక్షల నేపథ్యంలో దోటి శివ పై, నాగిల్ల నరేష్ తండ్రి నరసింహ, బుషిపాక విజయ్ తండ్రి ముత్తయ్య ఇరువురు ధోటి శివ పై విచక్షిత విచక్షణారహితంగా దాడి చేయగా ఈరోజు వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టుగా ఎస్సై శివకుమార్ తెలిపారు

## పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి





**తుర్కపల్లి ,మే 26 ప్రభాతసూర్య :** పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో తుర్కపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పెండెం జ్ఞానేశ్వర్, గౌరవ అధ్యక్షునిగా అంబటి చెన్న కిష్టయ్య, ఉపాధ్యక్షునిగా కళ్యాణం కృష్ణ ప్రధాన కార్యదర్శిగా పెండెం నరసింహులు, జాయింట్ సెక్రెటరీగా పిండం నరేందర్, కోశాధికారిగా సామల నర్సింలు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెండెం రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పద్మశాలిలు అందరూ ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. సంఘం అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుని సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెండెం రాములు, పెండెం బలరాం ,పెండెం పాండు, పెండెం శంకర్, పెండెం బాల శంకర్, పెండెం పాండు, గణపురం వనిత్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు

## ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు వెంటనే.నిలిపివెయ్యాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం

**గట్టుపల్ ప్రభాత సూర్య.మే 26:** గట్టుప్పల మండల కేంద్రంలో పుట్టపక రోడ్డు లో నిర్మిస్తున్న కాంతి లాబరేటరీ కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయాలని బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం పేర్కొన్నారు. గట్టుప్పల నారాయణపురం మునుగోడు చండూర్ మండల ప్రాంతం ప్రజలను కాపాడాలని ఫార్మా కంపెనీ పనులు వెంటనే నిలిపివేయాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఇడం కైలాసం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్ లకు వినతిపత్రం అందజేశారు. కంపెనీ నిర్మాణ పనుల ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ గతంలోనే ఫార్మా కంపెనీ పనులు జరుగుతున్న సందర్భంలో గట్టుప్పల చుట్టుపక్క గ్రామాల అన్ని పార్టీల నాయకులు ప్రజలు అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాడి అధికారులను గత ప్రభుత్వం లో మంత్రులను ఎమ్మెల్యే ను కలిసి నిర్మాణ పనులు నిలిపి వేయించామని తెలిపారు. ఈ మధ్య నిర్మాణ పనులు జరుగుతునందున వెంటనే ఎమ్మెల్యే అధికారులు స్పందించి పనులు నిలిపివేయించాలని తెలిపారు. కంపెనీ అనుమతులు రద్దు చేసే వరకు పోరాడతామని తెలిపారు.



## అన్న మాట నిలబెట్టుకున్న రాజన్న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరపున ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి......



ప్రభాత సూర్య చండూర్.... 63 ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ, సాధించిన విద్యార్థిని విద్యార్థులకు 32 లక్షల నగదు బహుమతిని ప్రోత్సాహకాలుగా అందజేశారు మునుగోడు నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతికి గాను 25 వేల రూపాయలు, ద్వితీయ బహుమతికిగాను 15000 రూపాయలు, తృతీయ బహుమతికి గాను పదివేల రూపాయలను ప్రోత్సాహకాలుగా అందజేశారు

## దేశంలో అసహజ జనాభా మార్పు

### ఉన్నతస్తాయి కమిటీ ఏర్పాటు ..హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,మే26: అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహజ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్యం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళిని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

### అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి

### సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు

**హైదరాబాద్,మే26:** భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఎఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఎఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఎఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ పక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ పక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ పక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

## మైలవరం ప్రాంతంలో ఈదురుగాలు బీభత్సం

### చెట్లు విరిగిపడి, ఇళ్లకు నష్టం

### నష్టాన్ని అంచనా వేసి సాయం అందిస్తామన్న ఎమ్మెల్యే

విజయవాడ,మే26:భారీ ఈదురు గాలుల వల్ల నష్టపోయిన వారిని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ హామీ ఇచ్చారు. మంగళవారం మైలవరం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకర్లతో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈదురు గాలులకు చెట్లు విరిగిపడి గృహాలు దెబ్బతిన్నాయని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని పేర్కొన్నారు. దెబ్బతిన్న గృహాలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు పడిపోయి తీగలు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు. మంగళవారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరి స్తారన్నారు. ధాన్యం కొనుగోళ్లు జరగలేదని కొందరు పని పాట లేని వారు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. 95 శాతం ధాన్యం కొనుగోలు చేసి.. ఆ నగదు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిపోయిందని వివరించారు. గత ప్రభుత్వంలో మూడు నెలలకు కూడా ధాన్యం నగదు పడేవి కావని వైసీపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. అసలు వాస్తవాలు రైతులకు తెలుసునని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. ఇటీవల మైలవరంలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఈ గాలులకు కరెంట్ స్తంభాలు విరిగిపడ్డాయి. భారీ చెట్లు కూడా నెలకొరిగాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

# మిర్యాలగూడ పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించని మున్సిపల్ పాలకులపై భగ్గుమన్న బిఆర్‌ఎస్ నేతలు





**మిర్యాలగూడ మే 26:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి సంబంధించి బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు గారు 124 కోట్ల రూపాయలతో నేషనల్ హైవే రోడ్డును పట్టణం గుండా తీసుకెళ్ళడానికి ఆనాడు డిల్లి సైతం వెళ్లి అధికారులను ఒప్పించి , ఇందులో 54 కోట్ల రూపాయలు ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం ఇప్పించి ఎక్కడ ఇబ్బంది లేకుండా నిర్మాణానికి చర్యలు చేపడితే సక్రమంగా నిర్మించే దమ్ము లేకుండా టీయుఎఫ్డిసి కింద 3 కోట్ల రూపాయలతో మున్సిపాలిటి ఆధ్వర్యములో నిర్మించే డివైడర్లను తమ ఇష్టానుసారంగా కట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులపై ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా నిర్మిస్తున్న అనవసర అసౌకర్య డివైడర్ల నిర్మాణాన్ని వెంటనే పునఃపరిశీలించి తొలగించాలని బిఆర్ఎస్ నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.అలాగే ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అధ్వర్యంలో నిర్మించిన 565 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన వారికి గత ప్రభుత్వంలోనే డ్రా పద్దతిలో ఎంపిక చేసారు. అందులో కేవలం 332 ఇళ్ళు మాత్రమే పంచుతామని చెప్పి ఒక అబద్దపు జాబితా విడుదల చేశారని మిగిలిన ఇళ్ళను అధికార పార్టీ వాళ్ళకు ఇచ్చుకునే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. పంపిణి ప్రక్రియను వేగవంతం చేసి నిజమైన అర్హులైన పేద ప్రజల అందరికి ఇళ్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, గీత కార్మికులు మరియు ఇతర అర్హులైన వారికి పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయములో మున్సిపల్ డిఇఇ వెంకన్నకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించా రు.కార్యక్రమములో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి. మగ్దూం పాషా, మునిసిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.మాజీద్, కౌన్సిలర్లు గడ్డం దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, లవూరి అరుణ సుధాకర్, సందేషి రజిని అంజన్ రాజు, మర్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీను, జన్నపాల సునీత కిరణ్, యర్రమల్ల దినేష్, పి.లక్ష్మికోటేశ్వర రావు, టీ.సీతాకోటేశ్వర రావు, గంగుల బిక్షం యాదవ్, ఎండి.షోయబ్, బిఆర్ఎస్ వార్డు ఇంచార్జ్ లు భూక్య రాంబాబు, తిరుపతిరావు, వల్లంపట్ల వినోద్ కుమార్, పందిరి వేణు, గంట శ్రవణరెడ్డి, రేడబోతు సంతోష్ రెడ్డి, నారబోయిన నాగరాజు, షేక్ మస్తాన్, దైద వెంకటేష్, దైద సత్యం, ఆయిల్ శ్రీను, కోలా రామస్వామి, చిట్టిపోలు వెంకటేశ్వరరావు, పునాటి లక్ష్మి నారాయణ, సుంకోజు మురళి చారి,ఎస్.ఈశ్వరచారి, పామోజు రామాచారి, అలీం, పులి శ్రీనివాస్ గౌడ్, ఎండి.అలీమోద్దిన్, లాలు నాయక్, రమేష్ చారి, శ్రీను, డీపీఎన్, అఖిల్ నాయక్, నాగార్జున, సైదులు, షేక్ ఫయాజ్, రామావతారంలున్నారు.

# కోహెడ భూ బాధతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి రైతులు, స్థానిక ప్రజలు సహకరించాలని

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** కోహెడ భూ బాధతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి రైతులు, స్థానిక ప్రజలు సహకరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ పరిధిలోని కోహెడ సర్వేనెంబర్ 167/1 లో 239 ఎకరాల్లో నిర్మించే అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ పనులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి కమిషనర్ సుమతి, మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, అడిషనల్ డీసీపీ కోటేశ్వర్, ఏసీపీ కాశిరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం రెవెన్యూ మ్యాప్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.రాకపోకలను ఇబ్బందులు తలెత్తకుండా రింగ్ రోడ్డు ఆనుకొని కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్ మార్కెట్ నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు. సర్వేనెంబర్ 167/1 లో నష్ట పోయే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామన్నారు. ఫ్రూట్ మార్కెట్ నిర్మాణానికి రైతులు, స్థానిక ప్రజలు సహకరించాలని అన్నారు. జూన్ మూడవ తేదీన కోహెడ లో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేస్తారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు రెచ్చగొట్టి చెప్పే మాటలను రైతులు నమ్మొద్దని, రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పొజిషన్, సర్టిఫికెట్లు ఉన్నవారి వివరాలను సేకరించి అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామన్నారు. అధికారులకు రైతులు, స్థానిక ప్రజల సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, డైరెక్టర్ లు దోమలపల్లీ అంజయ్య, జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్,మే26: రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస – బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

## ప్రొద్దుటూరులో టిడిపి వర్గాల మధ్య ఘర్షణ

### లాఠీఛార్జ్ చేసి అదుపు చేసిన పోలీసులు

కడప,మే26:వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులో మంగళవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది.కడప జిల్లా ప్రొద్దుటూరులో అధికార టీడీపీకి చెందిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మరో నేత ప్రవీణ్ రెడ్డి వర్గాల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు రచ్చకెక్కింది. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి కుమారుడు కొండారెడ్డి భాగస్వామిగా ఉన్న ఎస్.ఎస్.షాపింగ్ మాల్ వద్ద రెండు వర్గాలు పరస్పరం రాళ్ల దాడికి పాల్పడ్డాయి. షాపింగ్ మాల్‌ను ప్రభుత్వ అనుమతులకు వ్యతిరేకంగా నిర్మించారంటూ ఇటీవల తెదేపా మాజీ ఇంఛార్జి ప్రవీణ్ మీడియా సమావేశంలో ఆరోపించారు. ఫర్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు తనిఖీకి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ప్రవీణ్ వర్గీయులు మాల్ వద్దకు చేరుకున్నారు. ఇరు వర్గాలు పరస్పరం రాళ్లదాడికి దిగాయి. పోలీసులు లాఠీఛార్జి చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. స్థానిక ఎస్.ఎస్. షాపింగ్ మాల్ నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ ప్రవీణ్ రెడ్డి చేసిన ఫిర్యాదుపై ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలకు రావడంతో ఈ వివాదం మొదలైంది.



తెలంగాణ ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా, ఆర్థిక చోదక శక్తిగా వెలుగొందిన రాష్ట్రం. కానీ, 2026 మే మాసపు ఎండల కంటే తీవ్రంగా ఇప్పుడు రాష్ట్ర ఖజానాను ఆర్థిక సెగలు వేధిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతున్న వేళ, అటు ప్రజాకర్షక పథకాల అమలుకు, ఇటు గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన అప్పుల భారానికి మధ్య సగటు తెలంగాణ పౌరుడు నలిగిపోతున్నాడు. ఒకవైపు అభయహస్తం హామీల అమూలు కోసం ఆరాటం, మరోవైపు అడుగంటుతున్న ఆదాయం వెరసి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఒక అస్థిరమైన మలుపు వద్ద నిలబడింది.రాష్ట్ర ఆర్థిక శాఖ లోతుల్లోకి తొంగిచూస్తే కనిపిస్తున్న అంకెలు సామాన్యుడిని భయపెట్టక మానవు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మొత్తం అప్పు దాదాపు ?7.5 లక్షల కోట్లకు చేరుకుందని ఆర్థిక నిపుణుల అంచనా. ఇందులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన అప్పులతో పాటు, గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సేకరించిన కొత్త రుణాలు కూడా ఉన్నాయి.అయితే, ఈ అప్పుల స్వభావంపైనే ఇప్పుడు మేధావుల మధ్య పెద్ద చర్చ నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు మెజారిటీగా కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం వెచ్చించగా, ప్రస్తుతం జరుగుతున్న వ్యయంలో సింహభాగం సంక్షేమ పథకాల (ఔవశ్రీఀఝతీవ ాఎష్ట్రవఎవం) వైపు మళ్లుతోంది. ఉత్పాదక రంగం కంటే అనుత్పాదక రంగంపై పెరుగుతున్న ఈ వ్యయం రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలను దెబ్బతీసే ప్రమాదం ఉందన్నది కాదనలేని వాస్తవం.రాష్ట్ర ఖజానా పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే నెలాఖరు రాకముందే ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు నిధులు ఎక్కడ నుండి తేవాలో తెలియక ఆర్థిక శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని నిశితంగా పరిశీలిస్తే, గణాంకాలు అత్యంత ఆందోళనకరమైన వాస్తవాలను ఆవిష్కరిస్తున్నాయి. 2025-26 అంచనాల ప్రకారం, తెలంగాణ రాష్ట్ర మొత్తం అప్పు గడిచిన పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా 7,50,000 కోట్ల భారీ అంకెకు చేరుకుంది. ఈ అప్పుల ఊబి ఎంత లోతుగా ఉందంటే, కేవలం వార్షిక వడ్డీల చెల్లింపులకే ఖజానా నుండి ప్రతి ఏటా ?40,000 కోట్లకు పైగా నిధులు కరిగిపోతున్నాయి. మరోవైపు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఆరు గ్యారంటీల అమలు కోసం నెలకు ?6,000 కోట్లకు పైగా అదనపు భారం పడుతోంది.ఈ స్థాయిలో వ్యయం పెరుగుతున్నా, ఆదాయ మార్గాలు మాత్రం ఆశించిన స్థాయిలో మెరుగుపడటం లేదు. రాష్ట్ర సొంత ఆదాయం ?90,000 కోట్లు ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, వాస్తవ రాబడి ఆ లక్ష్యం కంటే 18 శాతం వెనుకబడి ఉండటం గమనార్హం. ఇలా అడుగంటుతున్న ఆదాయం, పెరుగుతున్న అప్పుల మధ్య ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల కోసమే ఏటా 65,000 కోట్లకు పైగా కేటాయించాల్సి రావడంతో, రాష్ట్ర ఆర్థిక నౌక తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది.2014 నుండి 2023 వరకు తెలంగాణను పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి ఒక దృఢమైన మౌలిక పునాదిని నిర్మించిందనడంలో సందేహం లేదు. నాడు కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణ ఎడారి కాకుండా పచ్చని మాగాణంగా మారింది. మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు పునర్జీవం పోయడం, రైతు బంధుతో పెట్టుబడి సాయం అందించడం వంటి చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి.అయినప్పటికీ, ఈ ప్రాజెక్టుల కోసం కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారాయి. ఆనాడు తీసుకున్న రుణాలకు సంబంధించి కేవలం వడ్డీల రూపంలోనే ప్రతి

## నాడు పునాదులు.. నేడు ప్రశ్నార్థకాలు

ఏటా వేల కోట్లు చెల్లించాల్సి వస్తోంది. అయితే, నాడు నిర్మించిన రోడ్లు, 24 గంటల కరెంటు సరఫరా వ్యవస్థ, ఐటీ రంగ విస్తరణ నేటికీ రాష్ట్ర ఆదాయానికి ప్రధాన వనరులుగా ఉన్నాయి. ఈ వారసత్వ సంపద ను కాపాడుకుంటూనే, అప్పుల ఊబి నుంచి గట్టెక్కడం ప్రస్తుత ప్రభుత్వానికి అతిపెద్ద సవాలు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు ?2500 సాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గృహజ్యోతి వంటి పథకాలు ఓటర్లను ఆకర్షించాయి. కానీ, అమలు దశకు వచ్చేసరికి ఖజానా ఖాళీగా ఉండటం ప్రభుత్వానికి మింగుడు పడటం లేదు. ముఖ్యంగా రైతు రుణమాఫీ హామీపై రైతులు గొంతెత్తుతున్నారు. ?2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న మాట కొన్ని జిల్లాల్లో పాక్షికంగానే అమలు కావడంతో అన్నదాతల్లో అసహనం పెరుగుతోంది.కేంద్రం నుంచి రావాల్సిన జీఎస్టీ పరిహారం నిలిచిపోవడం, పన్నుల వాటా తగ్గడం వంటి అంశాలు రాష్ట్రాన్ని మరింత ఇరుకున పెట్టాయి. ఫిబ్రవరి, మార్చి నెలల్లో కొన్ని శాఖల ఉద్యోగులకు జీతాలు 15వ తేదీ వరకు కూడా పడకపోవడం రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణ తప్పిందనడానికి నిదర్శనంగా నిలుస్తోంది.నిధుల కొరత వల్ల రాష్ట్రంలో కొత్త ప్రాజెక్టులు వేగం పుంజుకోవడం లేదు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గతంలో మంజూరైన అనేక రహదారుల నిర్మాణాలు నిలిచిపోయాయి. దీనివల్ల రియల్ ఎస్టేట్ రంగంపై కూడా ప్రభావం పడుతోంది. పాత ప్రభుత్వం నిర్మించిన భవనాలు, సదుపాయాలు వాడుకలో ఉన్నప్పటికీ, కొత్తగా ఒక్క ఇటుక కూడా పడటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఖజానా ఎందుకు ఖాళీ అవుతోంది? (ప్రధాన కారణాలు) గ్యారంటీల భారం వలన ఆదాయం పెరగకపోయినా, సంక్షేమ పథకాల కోసం అధికంగా ఖర్చు చేయడం.వడ్డీల మాయాజాలంతో పాత అప్పుల వడ్డీలే కొత్త అప్పులు పుట్టకుండా అడ్డుపడుతున్నాయి.కేంద్రం సహాయ నిరాకరణ కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కేటాయింపులో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం.ఆదాయ లక్ష్యాలు రీచ్ కాకపోవడం స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, మద్యం ద్వారా వచ్చే ఆదాయం ఆశించిన స్థాయిలో పెరగకపోవడం.నిర్వహణ లోపాలు ఆర్థిక వనరుల సమీకరణలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం.ముందున్న మార్గం పునర్నిర్మాణం సాధ్యమేనా? ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, కఠినమైన ఆర్థిక సంస్కరణలు చేపట్టాల్సి ఉంది. ఐటీ రంగంతో పాటు ఫార్మా, తయారీ రంగాల్లోకి అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఉపాధిని, ఆదాయాన్ని పెంచుకోవాలి.అనవసరపు ఆడంబరాలకు స్వస్తి పలికి, సంక్షేమ పథకాలలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా మార్చాలి. రాజకీయ విభేదాలు పక్కన పెట్టి, రాష్ట్రానికి రావాల్సిన వాటాను సాధించుకోవడంలో రాజీ పడకూడదు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన మౌలిక వసతులను (Infrastructure) ఆదాయ వనరులుగా మార్చుకోవాలి.తెలంగాణ ఆర్థిక వ్యవస్థ నేడు ఒక అగ్ని పరీక్షను ఎదుర్కొంటోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, సామాన్య ప్రజల కడుపు నిండాలి, రాష్ట్ర ప్రగతి ఆగకూడదు. కేవలం గ్యారంటీలు ఇవ్వడమే కాదు, ఆ గ్యారంటీలను నిలబెట్టుకునే ఆర్థిక శక్తిని కూడా ప్రభుత్వం కూడగట్టుకోవాలి.

**జీవితం అనే మహాసముద్రంలో అలలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. అన్నీ సజావుగా సాగిపోతున్నంత కాలం మనకు అంతా మన వల్లే జరుగుతోందనే భ్రమ ఉంటుంది. అక్కడ అస్సలు విశ్వాసానికి పనే లేదు. కానీ, ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై, చీకటి ముసురుకుని, నలువైపులా ఉన్న దారులన్నీ మూసుకుపోయినప్పుడు కనురెప్పల చాటున దాచుకున్న కన్నీళ్లు వరదలా ఉప్పొంగినప్పుడు మనిషి తొలిసారిగా తన అహాన్ని పక్కన పెట్టి, మనస్ఫూర్తిగా ఆ సృష్టికర్తను స్మరించుకుంటాడు.**

గొంతు విప్పి ఆర్తిగా పిలుచుకుంటాడు. అవును, సరిగ్గా ఆ క్షణంలోనే మనిషిలో అసలైన ఆధ్యాత్మికత

లేవడం వారికి తెలుసు.దీనికి ఉదాహరణగా మన కళ్లముందే జరిగిన ఒక యథార్థ సంఘటనను చెప్పుకోవచ్చు. భాగ్యనగరంలో నివసించే రవిచంద్ర వయసు 42 ఏళ్లు. ఎన్నో కలలతో, కష్టపడి ఒక చిన్న సాఫ్ట్‌వేర్ స్టార్టప్ కంపెనీని ప్రారంభించాడు. మూడేళ్లపాటు రాత్రిని పగలు చేస్తూ శ్రమించినా దురదృష్టవశాత్తూ కంపెనీ పూర్తిగా మూతపడింది. అప్పులవాళ్ల ఒత్తిడి పెరిగిపోయింది. అదే సమయంలో ఇంట్లో భార్య తీవ్ర అనారోగ్యానికి గురైంది. పిల్లల చదువులు, భవిష్యత్తు పూర్తిగా ప్రశ్నార్థకంగా మారాయి.అలాంటి ఒక దిక్కుతోచని చీకటి రాత్రి, తీవ్రమైన నిరాశతో అతను స్థానిక శివాలయానికి వెళ్లాడు. అక్కడ కూర్చుని ఉండగా, మైకులో ఎక్కడో వినబడుతున్న "శంకరా నాదశరీరాపరా" అనే కీర్తన అతని చెవుల్లో పడింది. ఆ నాద తరంగాలు అతని అంతరాత్మను బలంగా తాకాయి. కళ్లవెంట నీళ్లు ధారలుగా కారాయి. కానీ, చిత్రంగా ఆ కన్నీళ్లతోపాటే అతని మనస్సులోని ఆందోళన, భారం అంతా కొట్టుకుపోయి తేలికపడింది. నా వెనుక ఒక శక్తి ఉందనే కొండంత ధైర్యం వచ్చింది. మరుసటి రోజు ఉదయం

ద్వారా అతను మరింత శక్తివంతుడిగా రూపాంతరం చెందుతున్నాడని అర్థం.

కష్టం ఎదురవనంత వరకు మనలో ఎంత విశ్వాసం ఉందో మనకే తెలియదు. పరీక్ష ఎదురైతేనే కదా మన అసలు బలం ఏంటో బయటపడేది! ఆ మానసిక బలాన్ని, స్థిరత్వాన్ని భగవన్నామ స్మరణ అందిస్తుంది. ప్రార్థన ఇస్తుంది. "శంకరా నాదశరీరాపరా" అని హృదయపూర్వకంగా ఆలపించే వ్యక్తికి తన చుట్టూ బాహ్య ప్రపంచంలో ఎంత గందరగోళం, అలజడి ఉన్నప్పటికీ అంతరంగంలో ఒక అద్భుతమైన నిశ్శబ్దం, ప్రశాంతత ఏర్పడతాయి. ఆ నిశ్శబ్దంలోనే సత్యం సాక్షాత్కరిస్తుంది. ఆ సత్యమే మనకు విజయపథం వైపు దారి చూపిస్తుంది.చాలామంది అనుకున్నట్టు ఆధ్యాత్మికత అనేది కేవలం పూజా గదులకో, దేవాలయాలకో పరిమితమైన విషయం కాదు. అది మనం వేసే ప్రతి అడుగులోనూ, ప్రతి ఆలోచనలోనూ ప్రతిఫలించాలి. ఓటమిని చూసి కుంగిపోయి పారిపోకుండా, విజయం వస్తే తలకెక్కించుకుని అహంకరించకుండా, సుఖదుఃఖాలు రెండింటినీ సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగడమే నిజమైన ఆధ్యాత్మిక జీవనం. ఈ

# ఓటమి అంచున ఉన్నారా?

## అయితే ఈ నాద ఔషధం మీ కోసమే!

చిగురిస్తుంది. ప్రతికూల పరిస్థితుల సుడిగుండంలో చిక్కుకున్నప్పుడే మన నమ్మకానికి, అంతరంగ బలానికి నిజమైన పరీక్ష ఎదురవుతుంది.ఇలాంటి ఆర్తితో కూడిన వేదనలో, వైఫల్యపు అగాధంలో కూరుకుపోయిన హృదయానికి ఊరటనిచ్చే ఒకే ఒక దివ్యౌషధం "శంకరా నాదశరీరాపరా" అనే పవిత్ర స్తుతి. ఇది కేవలం సంగీత ప్రపంచానికి సంబంధించిన కొన్ని స్వరాల కలయిక మాత్రమే కాదు.విరిగిపోయిన మనిషి మనసుకు ప్రశాంతతను, కొత్త ఆశను చేకూర్చే ఒక అతీత నాదం. జీవితంలో అన్నీ కోల్పోయి, ఇక నావల్ల కాదు అని చేతులెత్తేసే తరుణంలో, వెనుక నుంచి ఒక అదృశ్య హస్తంలా వచ్చి మన చేయి పట్టి పైకి లేపే చైతన్య శక్తి ఈ నాదం!ఆదిశంకరాచార్యులు అనుగ్రహించిన ఈ అద్భుతమైన భావనలో ఒక పరమార్థం ఉంది. ఆయన పరమశివుడిని నాదశరీరుడు అని కీర్తించారు. అంటే, ఆ ముక్కంటికి ప్రత్యేకమైన రూపం అక్కర్లేదు, నాదమే ఆయన దేహం. ఇక్కడ నాదం అంటే కేవలం చెవులకు వినబడే ధ్వని మాత్రమే కాదు, అది విశ్వమంతటా ప్రవహించే ప్రాణశక్తి. ప్రకృతిలోని ప్రతి అణువులోనూ నిరంతరం ప్రతిధ్వనించే జీవ స్పందన. ఎప్పుడైతే మనిషి శ్రద్ధతో ఆ నాద తరంగాలలో లీనమవుతాడో, అప్పుడు అతని హృదయ భారమంతా కరిగిపోతుంది. తనను కుంగదీస్తున్న బాధలను, ఓటములను అధిగమించగల అద్భుతమైన ఆత్మస్థైర్యం అతనిలో మేల్కొంటుంది. కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతూ, ఈ పవిత్ర నాదాన్ని ఆశ్రయించి తమ వైఫల్యాలను అద్భుత విజయాలుగా మార్చుకున్న మహానుభావుల గాథలు మన చరిత్రలో ఎన్నెన్నో ఉన్నాయి.ప్రస్తుత ఆధునిక సమాజంలో వైద్యులు మన శరీరానికి వచ్చే రకరకాల వ్యాధులను నయం చేయగలరు. మనస్తత్వవేత్తలు (సైకాలజిస్టులు) మనసును వేధించే ఆందోళనలను, మానసిక ఒత్తిడిని కొంతవరకు తగ్గించగలరు. కానీ, ఆత్మకు తగిలిన గాయాన్ని మాన్పగల ఏకైక పరమ వైద్యుడు మాత్రం ఆధ్యాత్మికత మాత్రమే.ఒక వ్యాపారవేత్త రాత్రింబగళ్లు కష్టపడి, తన జీవితకాలమంతా కూడబెట్టిన సామ్రాజ్యం ఒక్క రాత్రిలో కుప్పకూలిపోయినప్పుడు ఒక విద్యార్థి ఎన్నో ఆశలతో రాత్రిళ్లు మేల్కొని చదివి, చివరకు పరీక్షల్లో వరుసగా విఫలమైనప్పుడు లేదా కంటికి రెప్పలా చూసుకున్న కన్నబిడ్డను కోల్పోయి ఏడుస్తున్న ఒక తల్లిని చూసినప్పుడు ఆ గుండె కోతను, ఆ వేదనను తట్టుకోగల శక్తి ప్రపంచంలోని ఏ మందుల షాపులోనూ దొరకదు. అది కేవలం శ్రద్ధలో, దైవచింతనలో, నిశ్చలమైన నమ్మకంతో శంకరుని పాదాల చెంత మోకరిల్లి చేసే శరణాగతిలో మాత్రమే లభిస్తుంది. ఆధ్యాత్మికత అంటే సంసారాన్ని వదిలేసి అడవుల్లోకి పారిపోవడం కాదు. సమాజానికి భయపడి దూరంగా వెళ్ళడం అస్సలు కాదు. అది మనల్ని మనమే అంతర్గతంగా బలోపేతం చేసుకోవడం. మన లోపలి వ్యక్తిత్వాన్ని, మానసిక దృఢత్వాన్ని ఒక సుస్థిరమైన కోటలా నిర్మించుకోవడం. బాహ్య ప్రపంచంలో ఎన్ని తుఫానులు విరుచుకుపడినా, లోపల ఉన్న ఆత్మవిశ్వాస స్తంభం ఏమాత్రం కదలకుండా నిలబడగలగడమే ఆధ్యాత్మికత మనకు ప్రసాదించే అసలైన దైవబలం. ఈ అస్త్రం సంపాదించుకున్నవారు జీవితంలో ఎక్కడా శాశ్వతంగా ఓడిపోరు. ఒకవేళ కింద పడినా, మునుపటికంటే రెట్టింపు వేగంతో మళ్లీ పైకి



సరికొత్త ఉత్సాహంతో, కొత్త ప్రణాళికతో మళ్లీ ప్రయత్నాలు మొదలుపెట్టాడు. ఈ రోజు అతని సంస్థ తిరిగి లాభాల బాట పట్టి విజయవంతంగా నడుస్తోంది. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూఆ భయానక రాత్రి నాకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చింది కేవలం నా నమ్మకమే, ఆ నాదంలో ఉన్న శక్తే నన్ను బతికించింది అని గద్గద స్వరంతో చెప్తాడు.ఇది కేవలం ఒక రవిచంద్ర కథ మాత్రమే కాదు. ప్రతి నిత్యం పోరాడుతున్న కోట్లాదిమంది తెలుగువారి జీవిత కథ. కష్టకాలంలో మన పూర్వీకులు ఎప్పుడూ లబోదిబోమంటూ కూర్చోలేదు. వారు సంగీతంలో, భక్తి కీర్తనలలో ఓదార్పును వెతుక్కున్నారు. అన్నమాచార్యుల ఆర్తి కీర్తనలు, త్యాగరాజ స్వామి వారి పంచరత్న కృతులు, భక్త రామదాసు చెరసాల నుంచి పాడిన కీర్తనలు ఇవన్నీ జీవితంలోని తీవ్రమైన వైఫల్యాల, కష్టాల గురుకులంలోంచి పుట్టుకొచ్చిన అమృత కావ్యాలే. వాటి వెనుక అంతులేని వ్యక్తిగత బాధ ఉంది. కానీ, ఆ బాధను అధిగమించి ముందు నిలిచింది మాత్రం అచంచలమైన విశ్వాసం. ఆ విశ్వాసమే వారిని చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిపింది.


నిజానికి విశ్వాసం అంటే కళ్లు మూసుకుని అంతా అదే సర్దుకుంటుందిలే అని మూఢంగా కూర్చోవడం కాదు. విశ్వాసం అంటే నా జీవితంలో ఎలాంటి విపత్తులు వచ్చినా, ఏం జరిగినా నేను బండరాయిలా తట్టుకుని నిలబడగలను అని మనస్ఫూర్తిగా నమ్మడం. ఈ చిన్న వ్యత్యాసాన్ని గ్రహించడం చాలా ముఖ్యం. ఆదిశంకరుల నాదశరీర తత్త్వం మనకు బోధించే పరమార్థం కూడా ఇదే. పరమశివుడు నాద రూపుడై ఈ విశ్వంలో ప్రతిక్షణం మోగుతూనే ఉన్నాడు. ఆ సార్వత్రిక నాదానికి మన అహాన్ని, భయాలను పూర్తిగా అప్పగించేసినప్పుడు జీవితంలో బాధలు ఎదురైనా, ఆ బాధను భరించే మనిషి బలహీనుడు కాడు. ఆ కష్టాల

విశాలమైన దృక్కోణంతో బతికే మనిషికి వైఫల్యం అనేది ఒక శాపంగా అనిపించదు అది తన వ్యక్తిత్వ వికాసానికి, పరిణామ క్రమానికి దేవుడు ఇచ్చిన ఒక చక్కని మెట్టుగా కనిపిస్తుంది.నేటి నిరాశే రేపటి విజయానికి బలమైన ప్రేరణ అవుతుంది. ఈ రోజు కంటి నుంచి కార్చే కన్నీళ్లే రేపటి దృఢ సంకల్పానికి ఇంధనంగా మారుతాయి. ఈ అద్భుతమైన మార్పు మనలో సాధ్యం కావాలంటే శంకరుని నాదం వంటి ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక స్పందన మన అంతరంగంలో నిరంతరం జాగృతం కావాలి. అందుకే పూర్వకాలం నుండి ప్రతి తెలుగు ఇంట్లోనూ పెద్దలు పిల్లలకు ఒక అద్భుతమైన జీవన సూత్రాన్ని నేర్పారు.బాబూ! కష్టం వస్తే మొదట ఆ దేవుడిపై భారం వేసి ప్రశాంతంగా ప్రార్థించు, ఆపై నీ శాయశక్తులా కష్టపడు ఫలితం దానంతట అదే వస్తుంది.మన సనాతన హిందూ తాత్విక చింతనలో "నాదబ్రహ్మ" అనే ఒక ఉన్నతమైన భావన ఉంది. అంటే నాదమే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపం. ఆ బ్రహ్మనాదం మన గుండె చప్పుడులో నిరంతరం మోగుతూనే ఉంది. ఎప్పుడైతే మనం బాహ్య ప్రపంచంలోని అనవసరపు అరుపులను పక్కన పెట్టి, లోపలి నాదాన్ని శ్రద్ధగా వినడం అలవాటు చేసుకుంటామో, అప్పుడు మనం ఈ అనంతమైన విశ్వంలో ఒక భాగమనే పరమసత్యం బోధపడుతుంది. ఆ సత్యాన్ని గ్రహించిన మనిషికి జీవితంలో ఒంటరితనం అనేదే ఉండదు. రేపటి గురించిన భయం అసలే వేధించదు. అతనికి వైఫల్యం అనేది ప్రయాణానికి ముగింపులా అనిపించదు, సరికొత్త అధ్యాయానికి ఆరంభంలా కనిపిస్తుంది.ప్రస్తుత సైన్స్ యుగంలో కూడా, శంకరాచార్యుల నాదశరీర స్తుతిని క్రమం తప్పకుండా వినే వ్యక్తులు మానసికంగా ఎంత దృఢంగా, ప్రశాంతంగా ఉంటారో అనేక శాస్త్రీయ అధ్యాయాలు నిరూపించాయి. నిద్రలేమి (ఇన్సోమ్నియా), తీవ్రమైన ఆందోళన (యాంగ్జైటీ), డిప్రెషన్ వంటి ఆధునిక మానసిక రుగ్మతలు ఈ నాద చికిత్స ద్వారా క్రమంగా నయమవుతాయని మానసిక నిపుణులు సైతం అంగీకరిస్తున్నారు. కాబట్టి ఇది కేవలం అంధవిశ్వాసం కాదు ఇది పక్కా మనోవిజ్ఞాన శాస్త్రం (సైకాలజీ) ఆమోదించిన నిఖార్సైన వాస్తవం. సాధారణ సంగీతానికే మానసిక గాయాలను మాన్పే హీలింగ్ పవర్ ఉంటే, ఇక దైవభక్తితో కూడిన పవిత్ర సంగీతానికి ఆ శక్తి రెట్టింపు కావడం సహజం కదా!జీవిత యుద్ధంలో అపజయాలు ఎదురైనప్పుడు ఆధ్యాత్మికతే మనకు పరమ ఔషధంగా మారుతుంది. అలసిపోయిన శరీరానికి విశ్రాంతి దొరుకుతుందేమో కానీ, విరిగిపోయిన మనసుకు మాత్రం ఆ శంకర నాదమే సంజీవని అవుతుంది. బాహ్యంగా అన్నీ కోల్పోయినా మన అంతరంగంలో మిగిలే ఆ దివ్య నాదం మనల్ని మళ్లీ నవనటరాజుల్లా నిలబెడుతుంది. శంకరుని నాదశరీర తత్త్వం అనేది కేవలం ఒక స్తుతి కాదు, అది మనల్ని చీకటి నుంచి వెలుగు వైపు, వైఫల్యాల నుంచి విజయాల వైపు నడిపించే ఒక దివ్యమైన ఆధ్యాత్మిక కంపాస్ (దిక్సూచి). దాన్ని నమ్ముకుంటే జీవితంలో పరాజయం అనే మాటకే తావుండదు!

## శివరాజ్‌సింగ్ అప్నాపన్ పుస్తకావిష్కరణ

### ఆవిష్కరించిన మాజీ ప్రధాని దేవేగౌడ

### వెంకయ్య తదితర ప్రముఖుల హాజరు



న్యూఢిల్లీ,మే: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా జరిగింది. అప్నాపన్ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి.దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశానికి అప్నాపన్ పుస్తకాన్ని శివరాజ్ సింగ్ అంకితం చేశారు. దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ చేస్తున్న కృషి, ఆయనతో తన అనుభవాలను ఈ పుస్తకంలో కేంద్ర మంత్రి పొందుపరిచారు. పుస్తకావిష్కరణ అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'రైతు కుటుంబం నుంచి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు. 17 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. దేశంలో ప్రముఖ ముఖ్యమంత్రిగా శివరాజ్ సింగ్ పేరు తెచ్చుకున్నారు. ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం. రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోవాలి. ప్రజలకు విద్య, ఆరోగ్యం అందించాలి. మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ ఇండియా డెవలప్‌మెంట్' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు టీడీపీ ఎంపీలు, ఎన్డీఏ నేతలు హాజరయ్యారు.




## ఫోన్ ధరలకు కళ్లెం.. క్వాల్‌కామ్ నయా చిప్‌సెట్లు

న్యూఢిల్లీ: టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్.. మధ్య శ్రేణి ప్రీమియం, దిగువ శ్రేణిలో మొబైల్ ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను తీసుకొచ్చింది. పెరుగుతున్న ఫోన్ల ధరలపై ఆందోళనల నేపథ్యంలో ఈ నయా చిప్‌లు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. కాగా, స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు.. బ్యాటరీ లైఫ్‌ను పెంచుతాయని, మొబైల్ పనితీరును మెరుగుపరుస్తాయని, అడ్వాన్స్ కనెక్టివిటీకి మద్దతిస్తాయని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ తెలిపారు. 'చిప్‌ల సరఫరా పరిమితమైంది. డివైజ్‌ల విలువ పెరిగిపోతున్నది. ఈ తరుణంలో యూజర్ల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటు ధరల్లో ఏఐ వినియోగానికి సరిపడే చిప్‌సెట్లను మొబైల్ తయారీ కంపెనీల కోసం ఆవిష్కరించాం' అని ఈ సందర్భంగా తెలిపారు. కెమెరా, గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మొదలగునవి బాగుంటాయన్నారు. మొత్తానికి చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీదారులు ఒప్పో, రియల్‌మీ, షియామీ తదితర సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ ఆధునిక చిప్‌లతో కొత్త మాడళ్ల రేట్లు తగ్గొచ్చు అంటున్నారు.

## ఫోర్స్ సరికొత్త 'ట్రావెలర్ ఎన్' సిరీస్




భారతీయ అతిపెద్ద వ్యాన్ తయారీ సంస్థ ఫోర్స్ మోటార్స్, తన ఐకానిక్ ట్రావెలర్ ప్లాట్‌ఫారమ్‌ను మరింత మెరుగుపరుస్తూ కొత్త 'ఫోర్స్ ట్రావెలర్ ఎన్' సిరీస్‌ని ఆవిష్కరించింది. అంబులెన్స్‌లు, స్కూల్ బస్సులు, డెలివరీ వాహనాల కోసం రూపొందించిన ఈ కొత్త శ్రేణితో 'షేర్డ్ ప్యాసింజర్' మొబిలిటీ విభాగంలో తన ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త 'ట్రావెలర్ ఎన్'లో డిజిటల్ క్లస్టర్, 9--అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మెరుగైన ఎన్‌వీహెచ్ (నాయిస్, వైబ్రేషన్, హార్‌ఈ?షనెస్) టెక్నాలజీ, అధునాతన హెచ్‌వీఏసీ సిస్టమ్, ఎర్గోనామిక్ సీట్లు వంటి ఫీచర్లను అందుబాటులోకి తెచి?చంది. అలాగే రోబోటిక్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమేటెడ్ డోర్ హెమ్మింగ్ టెక్నాలజీ ద్వారా బిల్డ్ క్వాలిటీ, స్ట్రక్చరల్ ఇంటిగ్రిటీని పెంచింది. ఈ వాహనాల్లో బీఎస్--4 స్టేజ్2 ఉద్గార ప్రమాణాలకు అనుగుణమైన ఎఫ్ఎం 2.6 సీఆర్ ఇంజిన్‌ను అమర్చారు. వాహన యజమానుల కోసం 'ఫోర్స్ కేర్' కింద పొడిగించిన వారంటీ, 'ఐ--పల్స్' ద్వారా రియల్--టైమ్ వెహికల్ ట్రాకింగ్ వంటి సేవలను సంస్థ అందిస్తోంది. ఈ నెల(మే) రెండోవారం నుంచి బుకింగ్‌లు ప్రారంభం కానున్నాయి.

## టాటా కర్వ్ ఈవీ కొత్త మోడల్ లాంచ్




టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, తన కర్వ్ ఈవీలో సరికొత్తగా 'సిరీస్ ఎక్స్' శ్రేణిని మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ మోడల్ ప్రారంభ ధరను రూ.16.99 లక్షలుగా (ఎక్స్ షోరూమ్ వద్ద) కంపెనీ నిర్ణయించింది. ఈ సిరీస్‌లో అకంప్లిష్డ్ ఎక్స్ 55, ఎంపవర్డ్ ఎక్స్ 55 అనే రెండు వేరియంట్లను పరిచయం చేసింది. వీటిలోని 55 కిలోవాట్ సామర్థ్యం కలిగిన బ్యాటరీ ఏకంగా 502 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. రియల్ వరల్డ్ కండిషన్స్ లో ఈ బ్యాటరీ సుమారు 400 కిలోమీటర్ల వరకు రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. లెవెల్-2 ఏడీఏఎస్, 360-డిగ్రీ కెమెరా, పానోరామిక్ సన్‌రూఫ్, హర్మాన్ సినిమాటిక్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ వంటి ప్రీమియం ఫీచర్లు ఇందులో ఉన్నాయి. వినియోగదారుల నమ్మకాన్ని పెంచేందుకు బ్యాటరీపై 15 ఏళ్ల (లైఫ్--టైమ్) హెచ్‌వీ బ్యాటరీ వారంటీని టాటా మోటార్స్ అందిస్తోంది. మిడ్-ఎస్‌యూవీ విభాగంలో ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత చేరువ చేయడమే లక్ష్యంగా 'సిరీస్ ఎక్స్' శ్రేణి విడుదల చేసినట్లు టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సీసీఓ వివేక్ శ్రీవత్స తెలిపారు. ఈ కారు ఐదు ఆకర్షణీయమైన రంగులతో పాటు ఐకానిక్ 'డార్క్' ఎడిషన్‌లోనూ లభించనుంది.

## వెండి వెలుగులు

న్యూఢిల్లీ, : బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. క్రూడాయిల్, డాలర్ తగ్గుముఖం పట్టడంతో మదుపర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలకు మళ్లించడంతో వరుసగా రెండోరోజూ గురువారం వీటి ధరలు అధికమయ్యాయి. న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.600 అందుకొని రూ. 1.56 లక్షలకు చేరుకున్నది. పసిడితోపాటు వెండి పరుగులు పెట్టింది. కిలో వెండి ఏకంగా రూ.7 వేలు అధికమై రూ.2,61,500 పలికింది. పారిశ్రామిక వర్గాల నుంచి వెండికి డిమాండ్ అధికం కావడంతో వరుసగా నాలుగో రోజూ కూడా ఎగబాకిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది.

# రియల్‌ఎస్టేట్‌లోకి వెల్లువెత్తిన పెట్టుబడులు



దేశీ రియల్ ఎస్టేట్ రంగంలోకి గత రెండేళ్లుగా భారీ స్థాయిలో పెట్టుబడులు వెల్లువెత్తాయి. 2024 నుండి 2026 తొలి త్రైమాసికం వరకు 30.7 బిలియన్ డాలర్లు వచ్చాయి. డిమాండ్ పటిష్టంగా ఉన్న నేపథ్యంలో మరి కొన్నేళ్ల పాటు ఇదే తీరు కొనసాగొచ్చనే అంచనాలు నెలకొన్నాయి. రియల్టీ సేవల సంస్థ సీబీఆర్‌ఈ, పరిశ్రమల సమాఖ్య సీఐఐ రూపొందించిన నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం రాబోయే రోజుల్లో భారత రీట్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్) మార్కెట్ మరింత విస్తరించనుంది. పెద్ద ఎత్తున రీట్స్ లిస్టింగ్‌కి రానుండటంతో డెవలపర్స్‌కి నిధుల లభ్యత పెరగనుంది. పరిశ్రమ రుణ రూపంలో సమకూర్చుకున్న నిధుల పరిమాణం 2024--2026 తొలి త్రైమాసికం మధ్య కాలంలో 146 బిలియన్ డాలర్ల స్థాయిని దాటింది. ట్రస్టీ షిప్స్, బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు, ఇతరత్రా సంస్థలు ఈ నిధులను సమకూర్చాయి.

**రిపోర్ట్‌లో మరిన్ని విశేషాలు..**

మొత్తం రుణాల్లో మూడు ప్రధాన నగరాలైన ముంబై, ఢిల్లీ--ఎన్‌సీఆర్, బెంగళూరు వాటా 60 శాతం పైగా ఉంది. ప్రథమ శ్రేణిలోకి రాని నిర్దిష్ట నగరాల వాటా 8 శాతంగా ఉంది. మెట్రోల పరిధి దాటి ఇతర ప్రాంతాలపైనా ఇన్వెస్టర్ల ఆసక్తి పెరుగుతోందనడానికి ఇది నిదర్శనం. కమర్షియల్ రియల్ ఎస్టేట్‌కి బ్యాంకు రుణాలు 2025 మార్చి నుంచి 2026 ఫిబ్రవరి మధ్యకాలంలో వార్షిక ప్రాతిపదికన 16 శాతం పెరిగాయి. ఎన్‌బీఎఫ్‌సీలు ఇచ్చిన రుణాలు 2025 సెప్టెంబర్ నాటికి అయిదేళ్ల గరిష్ట స్థాయి అయిన రూ. 1 లక్ష కోట్ల మార్కును దాటాయి. రియల్ ఎస్టేట్ వ్యవస్తకు రీట్స్ కీలకంగా మారుతున్నాయి. దేశీయంగా పెట్టుబడులు స్థిరంగా వస్తుండటం, భౌగోళికరాజకీయ అనిశ్?చతుల నడుమ గ్లోబల్ ఇన్వెస్టర్లు కూడా కొంత మేర ఇన్వెస్ట్ చేస్తుండటంలాంటి అంశాలు పెట్టుబడుల రాకకు దోహదపడనున్నాయి. ఆఫీస్, లాజిస్టిక్స్, డేటా సెంటర్స్ మొదలైన వాటిల్లో దీర్ఘకాలికంగా పెట్టుబడుల వృద్ధికి అవకాశాలు ఉన్నాయి. ధరల పెరుగుదల, అంతర్జాతీయంగా అనిశ్?చతిలాంటి సవాళ్లు ఉన్నప్పటికీ పరిశ్రమ నిర్మాణాత్మకంగా పరివర్తన చెందుతుండటం, పారదర్శకత మెరుగుపడుతుండటం, వివిధ వనరుల ద్వారా నిధులు లభిస్తుండటంలాంటి అంశాల వల్ల పెట్టుబడులకు రియల్టీ రంగం ఆకర్షణీయమైన గమ్యస్థానంగా కొనసాగనుంది.

### టెలికాం ఫిర్యాదుల పరిష్కారానికి కొత్త నిబంధనలు

**4వ సవరణ, నియమ నిబంధనల ముసాయిదా విడుదల చేసిన ట్రాయ్**

**గతంలో ఐవీఆర్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు, పరిష్కారంకు జాప్యం**

**చాట్‌బాట్‌లు, యాప్‌ల ద్వారా ఇక వేగవంతమైన పరిష్కారం**

న్యూఢిల్లీ: ఫోన్ కాల్స్ డ్రాప్ అవుతున్నాయా? డేటా స్పీడ్ రావడం లేదా? బిల్లుల్లో తప్పులున్నాయా? ఇకపై ఇలాంటి టెలికాం ఫిర్యాదుల పరిష్కారం కోసం గంటల తరబడి కస్టమర్ కేర్ ప్రతినిధి కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రతిపాదించిన 'టెలికాం వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార (నాల్గవ సవరణ) నిబంధనలు--2026' వినియోగదారుడికి మరింత ఉపశమనం ఇవ్వనున్నాయి. ఇందుకు సంబంధించిన నిబంధనలను విడుదల చేసినట్లు గురువారం కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ ప్రకటనలో తెలిపింది. నెట్‌వర్క్ సమస్యలు, డేటా సమస్యల పరిష్కారం కోసం గతంలో ఫిర్యాదు చేయాలంటే కేవలం కాల్ సెంటర్‌కు ఫోన్ చేయడం లేదా ఎస్ఎంఎస్ పంపడం మాత్రమే ప్రధాన మార్గాలుగా ఉండేవి. ఫిర్యాదు చేసిన తర్వాత దాని పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కస్టమర్ కేర్‌కు మళ్లీ మళ్లీ ఫోన్ చేయాల్సిన అవసరం ఉండేది. ఓ పక్క పరిష్కారం కాకపోవడం, మరోపక్క ఫిర్యాదు నమోదు అయ్యిందో లేదో తెలుసుకునేందుకే గంటల కొద్దీ ఐవీఆర్ కాల్‌లో వెయిట్ చేయాల్సి వచ్చేది. చేసిన ఫిర్యాదు ఎన్ని రోజులకు పరిష్కారం అవుతుందో తెలియని పరిస్థితులు ఉండేవి.

**కొత్త నిబంధనలు ఇలా**

కొత్త నిబంధనల ప్రకారం.. ప్రతి టెలికాం కంపెనీ తప్పనిసరిగా తమ మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా ఫిర్యాదులను స్వీకరించాలి. వినియోగదారుడు ఏ మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినా, దానికి ఒకే విధమైన 'యూనిక్ ఫిర్యాదు నెంబర్‌ను కేటాయించాలి. రియల్ టైమ్ ట్రాకింగ్ ద్వారా మనం చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు.

# అమ్మకాల్లో రికార్డ్..

## ఒక్క నెలలో 26 లక్షల వాహనాలు!




భారత ఆటోమొబైల్ రంగం 2026-27 ఆర్థిక సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించింది. దేశీయంగా వాహన రిటైల్ విక్రయాలు ఈ ఏప్రిల్‌లో ఆల్‌టైమ్ రికార్డును సృష్టించాయి. గత నెలలో మొత్తం 26,11,317 వాహనాలు అమ్ముడయ్యాయి. గత ఏడాది (2025) ఇదే నెలలో నమోదైన 23,12,221 యూనిట్లతో పోలిస్తే ఇది 12.94 శాతం వృద్ధి అని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఫాడా) మంగళవారం వెల్లడించింది. జీఎస్టీ 2.0 అమలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల తగ్గింపు, రబీ పంటల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన నగదు లభ్యత, వివాహాల సీజన్ వంటి అంశాలు ఈ వృద్ధికి ప్రధాన కారణాలని ఫాడా వివరించింది. భారత ఆటో రిటైల్ రంగం 2026--27 ఆర్థిక సంవత్సరాన్ని బలంగా ప్రారంభించిందని ఫాడా ఉపాధ్యక్షుడు సాయి గిరిధర్ తెలిపారు. 2026 ఏప్రిల్‌లో మునుపెన్నడూ లేని విధంగా 26,11,317 యూనిట్ల విక్రయాలతో దాదాపు 13 శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషమన్నారు. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కావని, భారత వినియోగ మార్కెట్‌లో వస్తున్న కీలక మార్పులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత కొన్నాళ్లుగా మెట్రో నగరాలకే పరిమితమైన వాహనాల జోరు ఇప్పుడు పల్లెలకు పాకింది. పట్టణ ప్రాంతాల్లో 7.11 శాతం వృద్ధి నమోదైతే, గ్రామీణ ప్రాంతాల్లో ఏకంగా 20.40 శాతం వృద్ధి కనిపించడం విశేషం. ఎస్‌యూవీల హవా కొనసాగుతున్నప్పటికీ, చిన్న కార్ల విభాగంలో మళ్లీ కొనుగోళ్లు పెరగడంతో 'వ్యక్తిగత మొబిలిటీ' విభాగం పుంజుకుంది. వినియోగదారులు కేవలం పెట్రోల్, డీజిల్‌పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మొగ్గు చూపుతున్నారు. విక్రయాల్లో సీఎన్‌జీ (సీఎన్‌జీ) వాటా 22.62% ఉండగా, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాటా 5.77 శాతానికి మెరుగుపడటం సానుకూల పరిణామం" అని వెల్లడించారు. రాబోయే మూడు నెలల్లో వాహన విక్రయాల వృద్ధిపై సగానికి పైగా (50.90 శాతం) డీలర్లు ధీమాతో ఉన్నారని ఫాడా తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన నగదు లభ్యత, ఖరీఫ్ సీజన్ సానుకూలతలు ద్విచక్ర వాహన విభాగానికి ఊతమిస్తాయని అంచనా వేసింది. మే నెలలో వివాహాల సీజన్ కారణంగా ప్యాసింజర్ వాహనాల బుకింగ్‌లు బలంగా ఉంటాయని, జూన్--జూలై నెలల్లో విక్రయాలు సాధారణ స్థితికి చేరుకోవచ్చని పేర్కొంది. అయితే, తీవ్రమైన వడగాల్పులు, పశ్?చమ ఆసియా ఉద్రిక్తతల వల్ల పెరిగే ఇంధన ధరలు మరియు వాణిజ్య వాహనాల విభాగంలో నగదు లభ్యత (లిక్విడిటీ) వంటి సవాళ్లను నిశితంగా గమనించాల్సి ఉంటుందని ఫాడా స్పష్టం చేసింది.

# కేంద్ర ప్రభుత్వ పథకం కింద ఎస్‌బీఐ రుణాలు

ముంబై: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'అత్యవసర రుణ హామీ పథకం (ECLGS) 5.0' కింద ఎస్‌బీఐ కస్టమర్లకు పెద్ద మొత్తంలో రుణ సాయం లభించనుంది. ఈ పథకం కింద తమ కస్టమర్లకు రూ.70,000 నుంచి రూ.80,000 కోట్ల వరకు రుణాలు అందుబాటులో ఉంటాయని ఎస్‌బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి ప్రకటించారు. విడుదలైన మార్గదర్శకాలు ప్రకారం.. తమ కస్టమర్లలో ఎవరికి ఈ పథకం కింద రుణ అర్హత ఉందో తెలిసిందన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులతో నౌకా రవాణాకు ఆటంకాలు ఏర్పడి, సమస్యలను ఎదుర్కొంటున్న పరిశ్రమలకు మూలధన నిధుల మద్దతుకు గాను కేంద్ర ప్రభుత్వం రూ.2.55 లక్షల కోట్లతో ఈసీఎల్‌జీఎస్ 5.0 పథకాన్ని మంగళవారం ప్రకటించడం తెలిసిందే. ఈ పథకం కింద ఎయిర్‌లైన్స్‌కు రూ.5,000 కోట్లను పక్కన పెట్టగా, మిగిలిన రూ.2.50 లక్షల కోట్లను ఎంఎస్‌ఎంఈలతోపాటు, సమస్యలను ఎదుర్కొంటున్న ఇతర వ్యాపార సంస్థల రుణాల కోసం కేటాయించారు. పశ్చిమాసియా ఘర్షణల ప్రభావం చాలా రంగాలపై విస్తృతంగా ఉన్నట్టు శెట్టి చెప్పారు. ఈసీఎల్‌జీఎస్ పథకాన్ని సకాలంలో తీసుకొచ్చిన చురుకైన చర్యగా పేర్కొన్నారు. అయితే, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ రుణం తీసుకుంటారని చెప్పలేమన్నారు. ఈ పథకానికి అమలుకు సంబంధించి నిర్వహణ అంశాలను బ్యాంక్‌లు వచ్చే 8--10 రోజుల్లో పరిష్కరించుకుంటాయని తెలిపారు. బ్యాంకింగ్ అంతటా మొత్తం మీద 1.1 కోట్ల మంది లబ్దిదారులు ఈ పథకం కింద ప్రయోజనం పొందుతారని చెప్పారు. సాధారణంగా ఎంఎస్‌ఎంఈలకు వర్తించే దానికంటే తక్కువ వడ్డీ రేటు ఈ పథకం కింద ఉంటుందన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.